# టీటీడీ ఈఓను కలిసిన రేమండ్స్ గ్రూప్ సీఎండీ

**తిరుమల, మేజర్‌న్యూస్:** రేమండ్స్ గ్రూప్ సీఎండీ గౌతమ్ హరి సింఘానియా తిరుమల పద్మావతి విశ్రాంతి భవనంలో శుక్రవారం టీటీడీ ఈఓ జె.శ్యామలరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీముంబైలో బాలాజీ మందిర్ నిర్మాణం, తిరుమల ఎస్వీ ఉన్నత పాఠశాలలో సింఘానియా ఎడ్యుకేషనల్ ట్రస్టు సహకారంతో నిర్వహింస్తున్న కార్యక్రమాలను రేమండ్స్ గ్రూప్ సీఎండీ, టీటీడీ ఈఓతో చర్చించారు.




17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

శనివారం | 6 జులై 2024 | పేజీలు 11


# కలెక్టర్ గారూ... స్విమ్స్ ఆరోగ్యశ్రీ రోగులపై కరుణించండి




- స్విమ్స్‌లో ఆరోగ్యశ్రీ రోగులకు అంటరాని తనం
- ఆరోగ్య శ్రీ నమోదులో అనేక అవస్థలు
- ఆరోగ్య శ్రీ రోగులు కన్నా జైల్లో ఉన్న ఖైదీలు మిన్న
- ఆరోగ్య శ్రీ రిఫండ్ కోసం అనేక తిప్పలు
- ఆరోగ్య శ్రీ సిబ్బంది వేధింపులు
- ఆరోగ్యశ్రీ శాఖపై అధికారుల పర్యవేక్షణ కరువు
- ఆరోగ్యశ్రీ రిఫండ్ కోసం తిరిగి రోగులవుతాన్నాం .. రోగుల సహాయకులు
- వార్డు ఇన్‌చార్జ్, నర్స్‌లు, ఆరోగ్య సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆదాయానికి గండి
- ఆరోగ్య శ్రీ రోగులు బిల్లుపెట్టిస్తేనే డిచార్జ్ చేస్తాం... వార్డు ఇన్‌చార్జ్‌లు డిమాండ్
- పద్మావతి మెడికల్ కాలేజి, ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీపై సమగ్రమైన విచారణ జరపాలి... రోగులు, సహాయకులు విజ్ఞప్తి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు కల్గి ఆరోగ్యశ్రీ పథకం గుర్తింపు కార్డు పొందిన పలువురు పేద ప్రజలుకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించి పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ అనే పథకం ప్రవేశ పెట్టింది. తిరుపతి తిరుమల శ్రీ వెంకటేశ్వర ఇన్ స్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సు పరిధిలో ఉన్న శ్రీ పద్మావతి మెడికల్ కాలేజి, హస్పెటలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువైనందున ఆరోగ్యశ్రీ పథకంలో విధులు నిర్వహించే సిబ్బంది ఆరోగ్యశ్రీ రిఫండ్ కోసం లేదా, వార్డు నుంచి డిచార్జ్ నిమిత్తం వెళ్లిన రోగుల ను, సహాయకులను అంటరానితనంగా చూచి చిన్నచూపు సూచి అవమానం పరుస్తూ ఆరోగ్యశ్రీ బిల్లులు కోసం అనేక వేదింపులు గురిచేస్తున్నా వార్డు నర్సులు, ఆరోగ్య శ్రీ సిబ్బందిపై తిరుపతి జిల్లా కలెక్టర్ అయినా విచారణ జరిపి తగుచర్యలు తీసుకోవాలని పలువురు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా స్వేమ్స్ ఆస్పత్రిలో వైద్య సేవలు లబ్ది పొందిన రోగులు, సహాయకులు విజెప్తి చేస్తున్నారు. స్వేమ్స ఆస్పత్రిలో మెరుగైన వైద్యం కోసం ప్రతి రోజు తిరుపతి, చిత్తూరు జిల్లాలనుంచే కాకుండా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పలు జిల్లాల నుంచి వివిధ రకాల వ్యాధి గ్రహిస్తులు తరలివచ్చి ఓపిలో తెల్లరేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు పొందిన ప్రతి ఒక్క రోగి ఆరోగ్య పథకం లబ్ధిపొందత్తారు. ఆరోగ్య శ్రీ కార్డు పొందిన రోగులకు ఓపి ద్వారా వైద్య అధికారులు వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి అవరమైతే సంభందించిన ఆరోగ్యశ్రీ వార్డుకు సిపారస్ చేసి బెడ్‌కు అడ్మిషన్ చేస్తారు. ఒక సమయం రోగికి అత్యవసర చికిత్స నిమ్మితం అవసరమైతే ముందుగా బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. స్వేమ్స హస్పెటలో శ్రీ పద్మావతి మెడికల్ కాలేజీ, వైద్యశాలలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా విధులు నిర్వహించే



మిగతా 2లో

## హాస్టల్ భవనాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలోని వెనుకబడిన తరగతుల, ఎస్సీసంక్షేమ హాస్టళ్లకు సంబంధించి నూతన భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కుప్పం పట్టణంలోని పాతపేటలో ఉన్న బీసీ, ఎస్సీ సంక్షేమ హాస్టల్స్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే హాస్టల్ పరిసర ప్రాంతాల్లో దోమల ప్రభావం అధికంగా ఉన్న నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా కిటికీలకు మెస్సు ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హాస్టల్‌లో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న హాస్టల్ భవనాలు శిథిల దశకు చేరడంతో నూతన భవనాల నిర్మాణానికి దాదాపు 200 మంది విద్యార్థులు హాస్టల్‌లో ఉండే విధంగా భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావు, టీడీపీ ఇన్చార్జి పిఎస్. మునిరత్నం, డాక్టర్ సురేష్ బాబు,మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, దళిత నాయకులు కన్నన్, మున్సిపల్ కౌన్సిలర్లు సోమశేఖర్, సురేష్ కుమార్ పాల్గొన్నారు.



## నగరంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

మురుగునీరు డ్రైనేజీ సమస్య లేకుండా చర్యలు చేపట్టాలి

కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులకు ఆదేశం

5లో



## మా దీనావస్థను చూసి మిల్లు మూయించేశారు



4లో

## పర్యాటక అభివృద్ధిపై త్వరలో కార్నివాల్

పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్

4లో



## గంగమ్మకు రాహుకాల అభిషేకం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మకు శుక్రవారం లోక సుభిక్షం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు. ఉదయాన్నే ప్రధాన అర్చకులు వేదపండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకం, అలంకరణ గావించారు. అనంతరం రాహుకాల సమయంలో దంపతుల సమక్షం నందు రాహుకాల అభిషేకాన్ని నిర్వహించారు. పాత కళ్యాణ కట్ట వద్ద భక్తులకు శుక్రవారం ఉచిత అన్న ప్రసాద శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అర్చక, అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధన ఉల్లంఘించిన వాహనదారులు

**17 మందికి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున జరిమానా**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నగరంలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులకు భారీ జరిమానా విధించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు శుక్రవారం ట్రాఫిక్ పోలీసులు నగరంలో వాహనాలు తనిఖీ చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ఇందులో 17 మంది ముద్దాయిలను 4వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టులో హాజరు పరచగా జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి 10 వేలు చొప్పున 17 మందికి లక్ష 70 వేలు జరిమానా విధించి అతిగా మద్యం సేవించి వాహనాన్ని నడిపిన మరో ఇద్దరికీ జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ డీఎస్పీ రమణ కుమార్ తెలిపారు. నగరంలో ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని, నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసుల పనితీరుపై జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు అభినందించి నగరంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా బాధ్యతతో నిధులు నిర్వహించాలని సూచించారు. మరోవైపు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి శిక్ష పడేటట్లు కృషిచేసిన ట్రాఫిక్ డీఎస్పీ రమణ కుమార్, ట్రాఫిక్ పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించి, నగరంలో యాత్రికులకు ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై మాజీ టీటీడీ బోర్డు సభ్యులు ఓవైసీ రమణ ఫైర్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ఈవీఎంను పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పగులగొట్టడాన్ని మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి సమర్థిస్తూ మాట్లాడటం విడ్డూరం ఈవీఎంలను పగులబెట్టడం నేరమని తెలిసి ఎందుకు పగులగొట్టారు. నిబంధనల ప్రకారం పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పై ఐసిసి 307 సెక్షన్ ను పెడితే జగన్మోహన్ రెడ్డి ప్రతివిమర్శలు చేస్తూ మాట్లాడడం హేయం దిష్టిబొమ్మలను తగలబెడితే గతంలో 307 సెక్షన్ కేసు పెట్టలేదా ఐపీసీసెక్షన్ల గురించి జగన్మోహన్ రెడ్డికి తెలిసినంతగా మరొకరికి తెలియవు, అయినా మాట్లాడడం తగదు నవ్యాంధ్రలో టిడిపి పాలనలో గతంలో పలు ఎంఓయూలు చేసుకున్న వారి సంక్షేమం గురించి



ఆలోచించరా పెట్టుబడులు పెట్టిన బాధిత పారిశ్రామిక వేత్తలపై సిఎం చంద్రబాబు సమీక్ష చేయాలి. టిటిడిలో తప్పు చేసిన ఎవరినైనా క్షమించాల్సిన అవసరం లేదు. పింక్ డైమండ్ లేకున్నా ఉన్నట్లు చెప్పి రాజకీయ లబ్ది కోసం దుష్ప్రచారం చేశారు. సామాన్య భక్తులకు డార్మిటరీలు కట్టాలని ఆలోచించరా ఫైవ్ స్టార్ హోటల్ తరహా అంటూ భక్తులను మోసం చేస్తున్నారు. ప్రక్షాళన అంటూ ఉన్నోళ్లకు బ్రేక్ దర్శనాలు, సామాన్యులకు మహా లఘు దర్శనమా దశబ్దాలు తరబడి రాయలసీమ బలిజ కమ్యూనిటీకు అన్యాయం జరుగుతోంది. రెండు నెలలు ముందు టిడిపిలో చేరిన సి.రామచంద్రయ్యకు ఎమ్మెల్సీ పదవీ ఎలా ఇస్తారు. చంద్రబాబును తిట్టిన వ్యక్తికి పదవి కట్టబెడతారా ?

### రామచంద్రయ్యకు ఎమ్మెల్సీ పదవీ ఇవ్వడంపై బలిజ సంఘం నేత ఓ.వి. రమణ ఆగ్రహం

దశాబ్దాలుగా మేము పోరాటాలు చేస్తున్నాం, టిడిపి కు అండగా నిలిచాము , మాకు గుర్తింపు లేదు. మమ్మల్ని గుర్తించడం లేదు, మాకు రాజకీయం గా గుర్తించమని కోరుతున్నా 140 ఏం.వో.యు లు గతంలో జరిగాయి, వాటి పరిస్థితి అనేది సమీక్ష లేదు. చంద్రబాబు వాటిపై దృష్టి పెట్టాలి. రాష్ట్రంలో నిరుద్యోగ భృతి కల్పించడం కంటే ఉద్యోగ అవకాశాలు కల్పించండి. గుజరాత్, పరిధాబాద్, బెంగళూరు, మహారాష్ట్ర తో పోటీ పడండి, పరిశ్రమలు తీసుకురండి అభివృద్ధి చేయండి. కేంద్రంతో ఉన్నాం, రాష్ట్రప్రయోజనాల కోసం పోరాటం చేయండి. టిటిడిలో ప్రక్షాళన అంటూ అంతా షో చేస్తున్నారు. టిటిడి అంటే దర్శనాలు కోసం పైరవీలు మాత్రమే కాదు. నేను టిటిడి పాలకమండలి సభ్యుడుగా ఉన్న సమయంలో 20 కోట్ల నుంచి 200 కోట్ల వరకు తలనీలాలు ఆదాయం తీసుకువచ్చాం. జయ విజయులు దగ్గర నుంచి దర్శనం బయటకు పంపడం మహా పాపం. మహా లఘు దర్శనం పెడుతూ భక్తులను దూరం చేస్తున్నారు. టిటిడి లో ఎలుక ను పట్టడానికి కొండను త్రవ్వుతున్నారు. దేవస్థానం లో రైస్ కొనుగోలులో ఎన్నో సవరణలు చేశాం, వాటిని మళ్ళీ ఎత్తివేసి వ్యాపారులకు మేలు చేస్తున్నారు..అక్కడ ప్రక్షాళన చేయండి. 200 మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉంటే తిరుమలలో 400 మంది పీఆర్వోలు పైరవీలు చేస్తున్నారు వారిని ప్రక్షాళన చేయండి.

## కలెక్టర్ గారు... స్విమ్స్ ఆరోగ్యశ్రీ రోగులపై కరుణించండి

(మొదటిపేజీ తరువాయి)

సాటి సిబ్బందితో కాలక్షేపం చేస్తుంటారుతప్ప ఆరోగ్య శ్రీ పథకం రిజిస్టేషన్ చేసుకొని, రీపండు కోసం దరఖాస్తూ చేసుకోవాలంటే 5వ అంతస్తు అంటారు. 5వ అంతస్తుకు వెళ్ళితే 4వ అంతస్తు అంటారు, 0 అంతస్తు అంటారు, 108కి వెళ్ళమని పెళ్లు పైన ఇంగ్లీష్‌లో రాసి పంపుతారు. వారు మీవార్డు నర్సు వద్దకు వెళ్లి కొన్ని జిరాక్స్ కాపీలు ఇవ్వాలని ఫైళ్ళు పైన రాసి పంపుతారు. వార్డు ఇన్ ఛార్జీ నర్సులు,ఆరోగ్య శ్రీ సిబ్బంది నిర్లక్ష్యం అవలంభించడం కారణంగా ఒకటి రెండు రోజుల్లో డిచార్జి కావాల్సిన రోగులు వారం నుంచి 15 రోజులు వరకు రోగులు ఆరోగ్య శ్రీ పథకం బిల్లులు పెట్టించి పోవలనిలేదంటే ఒక నెలాయినా బెడ్ పైనే పడాస్తామని చెప్పడం చేత ఆరోగ్య శ్రీ సిబ్బంది చుట్టూ తిరుగుతున్నారు. తెలియని విషయం ఆడి గితేచెప్పరు రెండు చార్లు తెలియని విషయం అడిగితే ఫైళ్ళు ఎదో ఒక కోర్రి పెట్టి పంపడం లేదా ఫైళ్ళు వెనుక వేయడం, పెండింగ్ పెట్టడం లేదా అసభ్యకరంగా మాట్లాడుతున్నారని రోగులు వాపోతున్నారు. వార్డు ఇన్ చార్జీలు నర్సులు,ఆరోగ్య శ్రీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా స్విమ్స్ ఆస్పత్రిలో రోజుకు లక్షలు రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. జైల్లోఉన్న ఖైదీలను బెయిల్ ద్వారా అయినా త్వరగా విడుదల చేస్తారు కానీ తిరుపతి స్విమ్స్ ఆస్పత్రి వెంకటేశ్వర మెడికల్ కళాశాల, వైద్యశాలలో ఆరోగ్య శ్రీ పథకం లబ్ది పొందిన రోగులు ను మాత్రం ఆరోగ్యం మెరుగుపడి బెడ్ మీద అవసరం లేకపోయినా వార్డు నుంచి రోగులను విడుదల చేయకనే ఆరోగ్య శ్రీ బిల్లులు కోసం బెడ్ లో ఉంచి వైద్యం చేస్తున్నారు. దీంతో ఆరోగ్యం శ్రీ సిబ్బంది ,వార్డు ఇన్ చార్జి నర్సులు అలసత్వం కారణంగా ఇటు రోగులను అటు ప్రభుత్వ ఆదాయానికి లక్షలు రూపాయలు గండి కొట్టుతున్నారని పలువురు రోగులు ఆరోపిస్తున్నారు. వార్డు ఇన్‌చార్జీ నర్సులు ఎందుకు మమ్ములను రోజులు తరబడి తిప్పుతున్నారని అడిగితే ల్యాండ్ ఫోన్లు పనిచేయడం లేదు కాబట్టి మేము ఆరోగ్యశ్రీ వారితో మాట్లాడలేకపోతున్నామని ఉచిత సలహాలు ఇచ్చి చేతులు దులుపుకొంటున్నార ని రోగులు ఆవేదన వ్యక్తంచేశారు.




ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వైద్యాధికారులు రోగులను మర్యాద పూర్వకంగా పలకరించి నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. వార్డు నుంచి డిచార్జి కావాలంటే ఆరోగ్యశ్రీ బల్లులు పెట్టించి వెళ్లాలని నర్సులు చెప్పడం చేత రీపండు కోసం,లేదా బెడ్ నుంచి డిచార్జి కావాలన్న ఆరోగ్య శ్రీ పథకం ద్వారా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, వార్డు ఇన్ చార్జీ నర్సులు చుట్టూ తిరిగి తాము కూడా రోగులు తోపాటు రోగులుగా మారు పోతున్నామని పలువురు రోగుల సహాయకులు ఆవేదన చెందుతున్నారు. పద్మావతి మెడికల్ కళాశాల, వైద్యశాలలో ఆరోగ్య శ్రీ పథకం లబ్ధిపొందిన రోగులను, సహాయకులను సంబంధిత అధికార్లు స్వయంగా విచారణ జరిపితే రోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు వెలుగు చూస్తాయి. కావున తిరుపతి జిల్లా లెక్టర్ స్పందించి స్విమ్స్ శ్రీ పద్మావతి మెడికల్ కళాశాల, వైద్యశాలలో ఆరోగ్య శ్రీ ద్వారా వార్డుల్లో బెడ్‌కు అడ్మిషన్లు అయ్యి వైద్యం సేవలు పూర్తి చేసుకొని ఆరోగ్యశ్రీ బిల్లులు కోసం తిరుగుతున్న రోగులను, సహాయకులును విచారణ జరిపితే మరిన్నివాస్తవాలు వెలుగు చూస్తాయని పలువురు రోగులు కోరుతున్నారు.

## శ్రీవారి పోటు కార్యకలాపాలపై ఈఓ సమీక్ష

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి పోటులో లడ్డూ ప్రసాదాలు తయారు చేసే పోటు కార్మికుల విధుల గురించి టీటీడీ ఈవో జె.శ్యామల రావు సుదీర్ఘంగా అధ్యయనం చేశారు. శుక్రవారం సాయంత్రం గోకులం విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో ఈవో, జేఈవో వీరబ్రహ్మంతో కలిసి పోటు కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా, బూందీ తయారీ, చక్కర కలపడం, జీడిపప్పును బూందీలో కలపడం, లడ్డును తయారుచేసి, లడ్డు కౌంటర్లోకి పంపడం, లడ్డు ప్రసాదం పంపిణీ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంబంధిత అధికారులు ఈవోకు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఏఈఓ పోటు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సారూ... శ్రీకాళహస్తి దేవస్థానం పరిపాలన గాడిలో పెట్టండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో పర్మినెంట్ ఉద్యోగుల కన్నా ప్రైవేట్ కాంటాక్ట్ వివిధ ఏజెన్సీ. సొసైటీలు ద్వారా వచ్చిన చిన్న పార్టీ ఉద్యోగస్తులు దేవస్థానంలో పరిపాలన చక్కబెడుతూ లక్షల రూపాయలు సంపాదిస్తున్నారు. వీరు రాజకీయాలను అడ్డం పెట్టుకుని దేవస్థానం ఆదాయానికి పెద్ద మొత్తంలో గండి కొడుతున్నారు. ఈ విధంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో 200మంది ఉన్నారు. ఉద్యోగం ఒకచోట. పని చేసేది మరో చోట దీనిని గతంలో పాలకులు పెంచిపోషించారు. ప్రస్తుతం దేవస్థానం పరిపాలన అన్ని విభాగాలలో ప్రక్షాళన జరిగి శివయ్య ఆదాయాన్ని పెంచాల్సిన అవసరం ఉంది ప్రస్తుత శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానంపై డిపార్ట్మెంట్లు వారిగా పర్మినెంట్ ఉద్యోగులు వివిధ ఏజెన్సీల ద్వారా వచ్చిన ఉద్యోగులు వారు పనిచేస్తున్న ప్రాంతం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలి. దేవస్థానంలో ప్రధానంగా వివిధ ఏజెన్సీల ద్వారా వచ్చిన ఉద్యోగులు హరిత అభివృద్ధి, నందనవనం, గోశాల, డ్రైవర్లు, అన్నదానం, ప్రసాదాల తయారీ కేంద్రం, ప్రసాదాలు ఎక్రక్కయాలు కేంద్రం, ఇంజనీరింగ్ సెక్షన్, శ్రీకాళహస్తి ఈశ్వర జ్ఞానాంబ నర్సింగ్ కాలేజీ, రాహు కేతు మండపాలలో పనిచేస్తున్న సిబ్బంది మొత్తం 250 మంది ఉన్నారు. వీరు పర్మినెంట్ ఉద్యోగులను కూడా శాసించే స్థాయికి రాజకీయాలను అడ్డం పెట్టుకొని శివయ్య ఆదాయానికి ప్రతిరోజూ గండి కొడుతూనే ఉన్నారు. వాస్తవాలు పరిశీలిస్తే హరితాభివృద్ధిలో పనిచేసే సిబ్బంది కైలాసగిరి కొండ చుట్టూ చెట్లను పెంచి పోషిస్తూ ప్రతిరోజు పరిరక్షణ చేయాలి. నందనవనంలో పని



చేసే సిబ్బంది ప్రతి రోజూ చెట్లు నాటుతూ పెంచి పోషిస్తూ నందన వనాన్ని సుందర వదనంగా తీర్చిదిద్దాలి. గోశాలలో ఉన్న సిబ్బంది గోశాల పశువులు దోడలు దాన పెడుతూ చీడ పీడల నుండి కాపాడుతూ పశువులు ఆరోగ్యకరంగా ఉండే విధంగా చూడాలి. డ్రైవర్లు ప్రతినిత్యం దేవస్థానం వాహనాలను ఉపయోగిస్తూ వాటి భద్రత చూడాలి. ఇవి వారు చేయాల్సిన ముఖ్యమైన పనులు అయితే శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ఉద్యోగం ఒకచోట పని రాహు కేతు మండపాలలో వ్యతిరేకంగా పనిచేస్తు న్నారు. వీరుపై శ్రీకాళహస్తి శాసనసభ్యులు స్పందించి వారి వారి డిపార్ట్మెంట్లో పనిచేసే విధంగా దేవస్థానం పరిపాలన ప్రక్షాళన చేయవలసిందిగా శివయ్య భక్తులు కోరుతున్నారు.

## విద్యార్థులకు సన్మానం

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని తుంబవాని గుంట మున్సిపల్ స్కూల్లో పదో తరగతి చదివిన విద్యార్థులలో 600 మార్కులకు గాను 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులను శుక్రవారం సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం హై స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ కదిరి రాజేంద్ర ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం సుజాత, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రఘునాథ్, స్థానికులు మనిషి గుప్తా, రాధాకృష్ణ, మునిరత్నం, అక్కినపల్లి లక్ష్మయ్య, సుజాత, జగన్నాథం, కృష్ణమూర్తి, చంద్ర, కరాటే రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ ఉపాధ్యాయు అవార్డులకు ఆకత్త కలిగిన ఉపాధ్యాయులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో జూలై 15వ తేదీ లోపల ఆన్లైన్ ద్వారా సెల్ఫ్ మ్యానువల్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మ్యానువల్ ప్రతిపాదనలు స్వీకరించబడమన్నారు.

## జూలై 9, 16వ తేదీలలో శ్రీవారి ఆలయంలో బ్రేక్ దర్శనాలు రద్దు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో జూలై 16న సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని జూలై 9వ తేదీన మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో జూలై 9, 16న బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. ఈ కారణంగా జూలై 8, 15వ తేదీల్లో సిఫారసు లేఖలు స్వీకరించబడవు. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని కోరడమైనది.

## అన్నదాతకు అండగా ప్రభుత్వం: కోనేటి ఆదిమూలం

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గంలోని కేవీబీపురం,నాగలాపురం మండలంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు. కేవీబీపురం మండలం, రాయపేడులో, నాగలాపురం మండలం కృష్ణాపురం నందు రైతులకు పీఎంఏజెఏవై పథకం ద్వారా తార్పాలిన్ పట్టలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ తాను నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కష్ట సుఖాలు తెలుసుకుంటూ, నిత్యం కష్ట పడ్డానని, తనను గుర్తించి టికెట్ ఇచ్చి, తన గెలుపుకు కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు,మంత్రి లోకేష్‌కు ధన్యవాదములు తెలిపారు. తన విజయానికి కృషి చేసిన జనసేన, బీజేపీ, టీడీపీ కార్యకర్తలకు, తన అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీబీపురం, నాగలాపురం కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## నారా చిన్నబ్బ నాయుడు మృతి బాధాకరం

### పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం నారావారి పల్లెలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమీప బంధువు నారా చిన్నబ్బ నాయుడు మృతి ఎంతో బాధాకరమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. నారా చిన్నబ్బ నాయుడు అలియాస్ నారా ప్రభాకర్ నాయుడు గురువారం సాయంత్రం అనారోగ్యంతో నారావారిపల్లెలో మృతి చెందారు. చిన్నప్ప నాయుడు మృతదేహానికి ఎమ్మెల్యే నాని పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యుల పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నప్ప నాయుడు పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని,ఆయన మృతి పార్టీకి తీరని లోటని పులివర్తి నాని చెప్పారు. చిన్నప్ప నాయుడు పార్టీ విజయానికి అందించిన సేవలను నాని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ ఓ సీనియర్ నాయకుడిని కోల్పోవడం పూడ్చుకోలేని లోటని పేర్కొన్నారు. నారావారి పల్లెలో శనివారం ఉదయం దహన క్రియలు జరగనున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు.



## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఉపాధ్యాయులు కనీసం పది సంవత్సరాలు సర్వీసు కల్గిన ఉపాధ్యాయులు సెల్ఫ్ నామినేషన్ ద్వారా అంతర్జాలంలో జులై 15వ తేది లోపు ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విధ్యాశాఖాధికారి సి.దేవరాజు ఒక ప్రకటనలో తెలిపినట్లు చౌడేపల్లి మండల విధ్యాశాఖాధికారి కేశవరెడ్డి తెల్పారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2024 కు సంబందించి పూర్తి వివరాలు మండల విధ్యాశాఖ అధికారి కార్యాలయం లేదా ఉపవిద్యాశాఖ అధికారి కార్యాలయంలో పూర్తి వివరాలు తెలుసుకోవచ్చునని ఆయన తెల్పారు.

## శ్రీవారి సేవలో బీజేపీ అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి

**తిరుమల, మేజర్‌న్యూస్:** జగన్ పాలనలో గత ఐదేళ్లపాటు ఆధ్యాత్మిక క్షేత్రాన్ని అదార్మిక క్షేత్రంగా మార్చారని బీజేపీ అధికార ప్రతినిధి భానుప్రకాష్ తెలిపారు. ఉదయం శ్రీవారి ఆలయం ముందు భాను ప్రకాష్ మీడియాతో మాట్లాడుతూ అన్ని విభాగాల్లో అవినీతి చేసి, వేల కోట్ల రూపాయలు దండుకున్నారనే పిర్యాదులు అందుతున్నాయన్నారు. శ్రీవారి నగలు పదిలంగా ఉన్నాయా అని ప్రశ్నిస్తున్నారని తెలిపారు. వధ్వా, జస్టిస్ జగనాథ్ కమిటీలు గతంలో అభరణాలపై క్షుణంగా పరిశీలిన చేసి నివేదిక ఇచ్చారని తెలిపిన ఆయన అదే తరహాలో హై కోర్ట్ సిట్టింగ్ జడ్జిచే అభరణాలపై విచారణ జరిపించాలని



కోరారు. భక్తులకు కలిగిన అనుమాలను నివృత్తి చేయాలని సీఎం చంద్రబాబును కోరనున్నట్లు తెలియజేసారు. మాకు అనుమానాలు ఉన్నాయని భక్తులు ఫిర్యాదు వస్తున్నట్లు ఆయనన్నారు. ఎస్పీ స్థాయి అధికారి ఇక్కడ విజిలెన్స్ అధికారిగా ఉండి ఎందుకు మౌనంగా ఉన్నారో అర్థం కావడం లేదన్నారు. రాష్ట్ర విజిలెన్స్ వస్తే టీటీడీ అధికారులు సహకారం అందించలేదని ఫిర్యాదు ఇచ్చారని స్పష్టం చేశారు.

## పీఏసీఎస్‌లో ఓటు హక్కు గల రైతులు డాక్యుమెంట్లు అందజేయండి

### బంగారుపాళ్యం మండల డీసీసీ బ్యాంక్ మేనేజర్ గంగిరెడ్డి

**బంగారుపాల్యం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండల పరిధిలోగల నందు విలేకరుల సమావేశంలో డిసిసి బ్యాంక్ మేనేజర్ గంగిరెడ్డి, సొసైటీ సీఈవో ఎస్.కే.రామమూర్తి శుక్రవారం మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం చేపట్టిన సహకార సంఘముల కంప్యూటరి కరణంలో భాగంలో సంఘము నందు సభ్యత్వం (ఓటుహక్కు) కలిగిన ప్రతియొక్క రైతులు తమయొక్క పొలం పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్ , పాన్ కార్డ్ , 2ఫోటోలు సంఘ కార్యాలయంలో అంద చేయవలసిందిగా తెలిపారు. పైన తెలిపిన వివరాలు అంద చేయ ు లేని పక్షంలో సభ్యత్వంను రద్దు చేయబడునని బ్యాంకు మేనేజర్ గంగిరెడ్డి, సీఈఓ ఎస్.కే. రామమూర్తి తెలిపారు.



## విధుల్లో మరింత శ్రద్ధ పెట్టండి

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** వరదయ్యపాలెం మండలం ఎంపీడీఓ కార్యాలయం నందు, ఎంపీడీఓ ఛాంబర్ నందు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్ (డి ఏ) లతో ఇంచార్జి ఈఓపిఆర్డి చిరంజీవి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగు నీటి పరీక్షలు, డయేరియాపై అప్రమత్తం, విధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ, పౌర సేవలు తదితర విషయాలపై కీలక సూచనలు అందించారు.



## మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్‌గా నాగకుమార్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్‌గా చిత్తూరు నగరం కట్టమంచికి చెందిన ప్రముఖ న్యాయవాది బి.నాగకుమార్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. గురువారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నగర మేయర్ అముద అధ్యక్షతన జరిగింది. ఈ క్రమంలో స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్ పదవికి ఐదు మంది అడ్వకేట్లు దరఖాస్తు చేసుకోగా సంబంధిత జాబితాలోని నాగకుమార్ పేరును చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ప్రతిపాదించారు. ఈ క్రమంలో కౌన్సిల్ సమావేశానికి హాజరైన సభ్యులందరూ మూజువాణి ఓటుతో నాగకుమార్ నియామకానికి ఆమోదం తెలిపారు. దీంతో నాగకుమార్ నియామకం లాంఛనమయింది. నాగకుమార్ విలేకరులతో మాట్లాడుతూ తాను పదవిలో ఉన్నంత వరకు చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన అన్ని లీగల్ సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకం ఉంచి తనను మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్‌గా నియమించేందుకు సహకరించిన చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, డాక్టర్ కలికిరి సుబ్రహ్మణ్యంతో పాటు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. వారి నమ్మకాన్ని చేయకుండా విధులు నిర్వహిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా చిత్తూరు మున్సి పల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్‌గా నియమితులైన అడ్వకేట్ నాగకుమార్‌ను ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు, చిత్తూరు నగరానికి చెందిన పలువురు న్యాయవాదులు, మున్సిపల్ కార్పొరేటర్లు తదితరులు అభినందించారు.



**CHANGE OF NAME**

I, **THALURU RAVICHANDRAN SANDEEP ATHREYA**, (old Name) R/o, 6-1-1, **SUDHA NILAYAM**, Dhanalakshmi Nagar, Avilala, Tirupati Dt Ap. I Have Changed My Sur as **RAVICHANDRAN SANDEEP ATHREYA** (New name) S/O VENKATRAMAN RAVICHANDRAN

**CHANGE OF NAME**

I, **VENKATARAMAN RAVICHANDRAN**, (Old Name) R/o, 6-1-1, Sudha Nilayam, Dhanalakshmi Nagar,Avilala, Tirupati Dt Ap. I Have Changed My Sur as **VENKATRAMAN RAVICHANDRAN** (New Name), S/O **R VENKATRAMAN**

**CHANGE OF NAME**

I, **SHAIK CHANDBASHA**, (old Name) R/o, 10-123, Sree "Durga, Nagar, Bodumalluvari palli, Piler, Annamayya DT AP. Have Changed My Name as **SHAIK CHAN BASHA** (New name), S/O **SHAIK KHAJAPEER**

**CHANGE OF NAME**

I, **DASARI RAJU JAYAMMA**, (old Name) R/o, 6/112, Rachapalli, Raghavarajupuram, Railway Kodur, Annamayya DT AP. Have Changed My Sur Name as **DASARRAJU JAYAMMA** (New name), W/O **DASARRAJU SUBBA RAMA RAJU**

**CHANGE OF NAME**

I, **DASARI RAJU SUBBA RAMA RAJU**, (old Name) R/o, 6/112, Rachapalli, Raghavarajupuram, Railway Kodur, Annamayya DT AP Have Changed My Name as **DASARRAJU SUBBA RAMA RAJU** (New name), S/O **DASARRAJU VENKATA RAJU**

**CHANGE OF NAME**

I, **PULLAGURA SUHASINI** (Old Name) R/at HNo. 87, Kuravapalli, Mudumpadu, T Sundupalli, Annamayya Dt, AP, PPT NO V6088871, have changed my Name to (NEW NAME) **BELLALA SREEDEVI** W/O **BELLALA REDDAIAH.**

# పర్యాటక అభివృద్ధిపై త్వరలో కార్నివాల్ : మంత్రి కందుల దుర్గేష్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధిపై త్వరలో కార్నివాల్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫి మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. తిరుపతిలో సినిమా స్టూడియో నిర్మాణం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. శుక్రవారం ఓ ప్రైవేట్ హోటల్ లో రాష్ట్ర పర్యాటకంపై మంత్రి కందుల దుర్గేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకోవాలనే దానిపై చర్చ జరిగింది. ఆధ్యాత్మిక కేంద్రం తిరుమలతోపాటు తిరుపతిలో పర్యాటక రంగం అభివృద్ధిపైనా చర్చ జరిగింది. తిరుమల పాదల చెంత ఉన్న పర్యాటక శాఖ స్థలంలో హోటల్ నిర్మించి అభివృద్ధి చేస్తే బాగుంటుందన్న సూచన వచ్చింది. కాగా తిరుమల–తిరుపతి, శ్రీకాళహస్తి, కాణిపాకం లను కలుపుతూ టూరిజం సర్క్యూట్ ను ఏర్పాటు చేసి మౌళిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సమావేశంలో కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వంత జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి స్థానికులకు ఉపాధి కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రుయా హాస్పిటల్ సమీపంలో ఉన్న టూరిజం హోటల్ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు.

రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధిని గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని సమీక్షా సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ మంత్రి కందుల దుర్గేష్ ఆరోపించారు. ప్రతిపక్ష నాయకులను ముఖ్యంగా పవన్ కళ్యాణ్ పై దూషణలకే పర్యాయపదంగా పర్యాటక శాఖను మార్చారని ఆయన విమర్శించారు. కాగా తమ ప్రభుత్వం రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి కేంద్రం సహకారంతోపాటు పిపిపి విధానంలో చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. టెంపుల్ టూరిజంతోపాటు ఎకో టూరిజం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటి ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కట్టిబడి ఉన్నారని మంత్రి కందుల దుర్గేష్ చెప్పారు. పర్యాటక రంగ సమగ్రాభివృద్ధికి త్వరలో టూరిజం కార్నివాల్ నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. తిరుమల, తిరుపతిలలో హిందువుల మనోభావాలు దెబ్బతినకుండా చూస్తామని ఆయన



చెప్పారు. కళాకారులందరికి ప్రత్యేకంగా గతంలో పెన్షన్ ఇచ్చిన విధంగానే ఇవ్వాలని యోచిస్తున్నట్లు ఆయన చెప్పారు. కాగా చెన్నై, బెంగళూరు నగరాలకు కనెక్టివిటీ కలిగిన తిరుపతిలో సినిమా స్టూడియో నిర్మించేందుకు నిర్మాతలతో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. రుషికొండపై ఆరు వందల కోట్లతో పేదవాడు నిర్మించిన కట్టడంపై తర్వలో జరిగే అసంబ్లీ సమావేశాల్లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఆయన చెప్పారు. కాగా ఈవిఎంలపై చర్చ జరగాలన్న జగన్మోహన్ రెడ్డి అభిప్రాయాన్ని స్వాగతిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈవిఎంలను పగలగొట్టిన వ్యక్తిని పరామర్శించడం జగన్ నైజాన్ని తెలుపుతోందని ఆయన విమర్శించారు. ఈవిఎంను పగలగొట్టిన ప్రజాప్రతినిధిని పరామర్శించి ఈవిఎంలపై ఆరోపణలు చేసిన జగన్మోహన్ రెడ్డి పాలకుడుగానే కాదు పౌరుడుగా కూడా అనర్హుడని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తిరుపతి నియోజకవర్గ పరిశీలకులు చినబాబు, తుడా మాజీ ఛైర్మన్ ఎన్వీ ప్రసాద్, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్ రాయల్, నగర అధ్యక్షుడు రాజారెడ్డి, ఆనంద్, ఆకేపాటి సుభాషిని, హేమ కుమార్, రాజేష్ ఆచారి, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మా దీనావస్థను చూసి మిల్లు మూయించేశారు : కుంట్ర పాకం గ్రామస్తులు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** గత 15 సంవత్సరాలుగా తిరుపతి గ్రామీణ మండలం కుంట్రపాకం గ్రామ పరిధిలో శ్రీ లక్ష్మీ వెంకట మంజునాథేశ్వర రైస్ ప్రొడక్ట్స్ పేరుతో అతిపెద్ద రైస్ మిల్లు నడుపబడడం కారణంగా గ్రామంలో వయస్సు తేడా లేకుండా చాలామంది దీర్ఘకాలిక రోగాల బారిన పడుతున్న దినావస్థను చూసి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని జోక్యం చేసుకొని మిల్లు మూయించారని కుంట్రపాకం గ్రామస్తులుక్రిష్ణ ,చెంచుకృష్ణయ్య, జయప్రకాష్, రామ్మూర్తి, గోవర్ధన్ స్పష్టం చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దశాబ్దాల కాలంగా రైస్ మిల్లు కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు, స్థానిక రాజకీయ నాయకులకు వినతలు ఇచ్చి అలిసిపోయామన్నారు. గతంలో 2014లో చంద్రగిరి ఎమ్మెల్యేగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఈ సమస్యను వివరించామని, అయితే రాష్ట్రంలో వైసీపీ అధికారంలో లేదని, వైసిపి అధికారంలోకి రాగానే రైస్ మిల్లు సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు. అయితే 2019లో వైసిపి అధికారంలోకి వచ్చినా కూడా రైస్ మిల్లు సమస్య పరిష్కరించకపోగా మిల్లుపై ఫిర్యాదు చేసిన వారిపై బెదిరింపులకు దిగారని ఆరోపించారు. కిషోర్ అనే వ్యక్తి మొదట రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికి భూమి కొనుగోలు చేసి మొదట కళాశాలకు, ఆ తర్వాత గోదాముల



సమావేశంలో మాట్లాడుతున్న కుంట్రపాకం గ్రామస్తులు

నిర్మాణానికి అని చెబుతూ చివరికి రైస్ మిల్లును ఏర్పాటు చేసి గ్రామస్తులను అనారోగ్యవారిన పడేసారన్నారు. ఇన్నేళ్లుగా ఎవరు ఈ సమస్యను పరిష్కరించకుండా ఉంటే ప్రస్తుత చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సమస్య విన్న వెంటనే పరిష్కారం చూపుతూ మిల్లును మూయించడాన్ని తప్పు బట్టి వారి అనుకూల పత్రికల్లో అబద్ధపు ప్రచారాలను కల్పించడం బాధాకరమన్నారు. నాలుగు ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ రైస్ మిల్లు వల్ల గ్రామాల్లో ఊపిరితిత్తుల క్యాన్సర్, అలర్జీలు, ఆస్తమా, చర్మ రోగాలు వంటివి వచ్చి పలువురు మరణించడం జరిగిందన్నారు. గ్రామస్తుల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని పై ఇలాంటి దుష్ప్రచారాలు చేయడానికి ఖండిస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పురుషోత్తం, చెంచురెడ్డి, గురుమూర్తి, హరీష్ పాల్గొన్నారు.

# మంత్రి దుర్గేష్‌కు ఎమ్మెల్యే ఆరణి ఆత్మీయ విందు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని దర్శించుకుని శుక్రవారం తిరుపతికి చేరుకున్న రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి కందులు దుర్గేష్‌కు ఎమ్మెల్యే ఆరణి ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. శుక్రవారం తిరుపతి విచ్చేసిన మంత్రికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుతో కలిసి లంచ్ తీసుకున్నారు. ఆధ్యాత్మిక నగరమైన తిరుపతి చుట్టుపక్కల ఎకో టూరిజం అభివృద్ధి పర చాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్య క్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, జనసేన నేతలు ఆరణి శివ కుమార్, పొలకల మల్లిఖా ర్జున్, రాజారెడ్డి, కీర్తన, ఆకేపాటి సుభాషిణి, ఆనంద్, ఆర్కాట్ కృష్ణప్రసాద్, జనసేన పరిశీల కులు వెంకటేశ్వర రావు, బెల్లంకొండ సురేష్, బండ్ల లక్ష్మీపతి రాయల్, ఊస మాధవ రావు పాల్గొన్నారు.



# ఒకటవ పట్టణ సిఐపై ఎస్పీకి ఫిర్యాదు

## - జనసేన పార్టీ ఇంఛార్జి కోట వినుత చంద్రబాబు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఒకటవ పోలీస్ స్టేష న్‌కి న్యాయం కోసం వెళ్లిన మహిళపై అమానుషంగా బాధ్యతారహి తంగా దురుసుగా ప్రవర్తించిన శ్రీకాళహస్తి పట్టణ 1 టౌన్ సిఐ నరసిం హ రావు, ఎస్ఐ అరుణపై తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్‌రాజుకి శ్రీకాళ హస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా శుక్రవారం ఫిర్యాదు



చేశారు. శ్రీకాళహస్తి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌కి న్యాయం కోసం ఫిర్యాదు ఇవ్వడానికి వెళ్లిన మహిళపై దురుసుగా ప్రవర్తించి 7 రోజులు పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పించుకుని ఎఫ్ఐఆర్ రిజిస్ట్రర్ చేయ కుండా కాలయాపన చేసి, ఇబ్బంది పెట్టిన విషయాన్ని, పోలీస్ స్టేషన్‌కి వచ్చే అందరి పట్ల అమర్యాదగా, దురుసుగా ప్రవర్తించడాన్ని ఎస్పీకి ఫిర్యాదు చేశారు. సంబంధిత ఉద్యోగులపై తక్షణమే చర్యలు తీసుకో వాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని జనసేన పార్టీపై ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలపడంతో వినుత కోటా నిన్న 1 టౌన్ కి వెళ్లి ప్రశ్నించగా, మహిళ ఇచ్చిన ఫిర్యాదు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించగా సీఐ అమర్యాదగా వ్యవహరించారు, ఇదే విషయమై ఎస్పీని కలుస్తున్న విషయం తెలుసుకుని నిన్న రాత్రి 11.30 గంకు హడావిడిగా ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేసిన విషయం తెలిపారు. గత ప్రభుత్వంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో అత్యుస్తాహం ప్రవర్తించిన పోలీస్ అధికారుల గురించి ఫిర్యాదు చెయ్యడం జరిగింది. మహిళకు జరిగిన సంఘటనకు విచారం వ్యక్తం చేసి తక్షణమే విచారణ చేసి చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు అని తెలిపారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## - ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని గంగాధర్ నెల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎస్ థామస్ అన్నారు. కార్వేటినగరం మండలం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య అధికారులతో మాట్లాడుతూ రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన చికిత్సను అందించేలా వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. వైద్య సిబ్బందికి కావలసిన మౌలిక వసతులు కల్పించేందుకు తమాంతు కృషి చేస్తామన్నారు. రాత్రి సమయంలో ఆసుపత్రి వద్ద బీట్ ఏర్పాటు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఏర్పాటు చేశామని పోలీసులు తెలిపారు. మండపం నుంచి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వరకు వీరి దీపాలు ఏర్పాటు చేయాలని, బస్టాండ్ వద్ద ఆర్టీసీ బస్సు నిలిచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. హాస్పిటల్ వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. 50 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులను వీక్షించారు. వీలైనంత తొందరగా భవన నిర్మాణ పనులు పూర్తి చేసి అధునాతనమైన సాంకేతిక పరికరాలను అందుబాటులోకి తెచ్చి ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనూ సుదూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా అవసరమైన అన్ని వసతులతో కూడిన చికిత్సలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఆస్పత్రి నిర్మాణ పనులలో నాణ్యత లోపం లేకుండా ప్రభుత్వం ఇచ్చిన గడువు లోపల ఆసుపత్రి



భవనాన్ని అందించేలా ఇంజనీరింగ్ అధికారులతో చరవాని ద్వారా మాట్లాడి కాంట్రాక్టర్ ను సంప్రదించి నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడుతూ సమయపాలన కచ్చితంగా పాటించాలని ఇక్కడ ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకెళ్తే వెంటనే తగు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది డాక్టర్లు గోపీనాథ్, డాక్టర్ భాగ్యలక్ష్మి, ఆనందమూర్తి, లక్ష్మీపతి, దివ్య తెదేపా నాయకులు మండల పార్టీ అధ్యక్షులు చంగ్రలా యాదవ్ , ప్రధాన కార్యదర్శి రాజేందర్రెడ్డి, బీగాల రమేష్, మాదిరాజు మురళి కృష్ణంరాజు, త్యాగరాజు, కుమార్, రవి యాదవ్, రవికుమార్, దాసరి గణేష్, రాజా, వాసుదేవ రెడ్డి, జగన్నాథం, సంధాని, చిరంజీవి శేఖర్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిత్తూరును అభివృద్ధి చేయడమే ఏకైక లక్ష్యం

**- అందరి సహకారంతో ముందుకు వెళ్తాం - ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**
**- మేయర్ ఎస్ అముద అధ్యక్షతన నగరపాలక సాధారణ కౌన్సిల్ సమావేశం**
**- ఎక్స్ అఫిషియో సభ్యులుగా ప్రమాణం చేసిన చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు గురజాల జగన్ మోహన్, డా.కిలికిరి మురళీమోహన్**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలిసి వచ్చే వారందరిని కలుపుకొని, అందరి సహకారంతో చిత్తూరు నగర అభివృద్ధే ఏకైక లక్ష్యంగా ముందుకెళ్తామని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. చిత్తూరు నగరపాలక సంస్థ సాధారణ కౌన్సిల్ సమావేశం శుక్రవారం నగర మేయర్ ఎస్ అముద అధ్యక్షతన జరిగింది. నగరపాలక కౌన్సిల్ ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఇటీవల ఎన్నికల్లో చిత్తూరు, పూతలపట్టు నియోజకవర్గాల శాసనసభ్యులుగా విజయం సాధించిన గురజాల జగన్ మోహన్, డా.కలికిరి మురళీమోహన్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మేయర్ ఎస్ అముద, కమిషనర్ డా. జె అరుణ, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు ఎమ్మెల్యేలకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ గా అభివృద్ధి కౌన్సిల్ సాధారణ సమావేశంలో భాగంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ నగర పర్యటనలో భాగంగా మార్కెట్ను అభివృద్ధి చేయాలని భావించానని అందుకే ఎమ్మెల్యే అయిన తర్వాత నగరం నడిబొడ్డున ఉన్న కూరగాయల మార్కెట్ ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకున్నట్లు వివరించారు. నగరం లోని అనువైన ప్రాంతాల్లోనూ ప్రజల సౌకర్యార్థం మార్కెట్లను, రైతు బజార్లను, మామిడికాయల మండిని అభివృద్ధి చేస్తామన్నారు. నగరంలో ప్రతి ఇంటికి నీటి సరఫరా చేసేందుకు త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చే హామీలను అమలుపరిచేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు.

**రైతులకు అవకాశం కల్పించాలి...**

చిత్తూరులో అభివృద్ధి చేస్తున్న మార్కెట్లో చిత్తూరు నగరపాలక పరిసరాల్లోని మండలాల రైతులకు తగిన అవకాశం కల్పించాలని పూతలపట్టు ఎమ్మెల్యే డా.కలికిరి మురళీమోహన్ కోరారు. చిత్తూరు నగర పాలక కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చిత్తూరు నగరంలోని మార్కెట్ ను ఇంటిగ్రేటెడ్ మార్కెట్ గా అభివృద్ధి చేయడం అభినందనీయమని, ఇదే సమయంలో పరిసర మండలాల రైతులకు అవకాశం కల్పించాలన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పై కమిషనర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చిత్తూరు నగరం లోని చర్చి వీధిలోని పాత కూరగాయలు, చేపల మార్కెట్లను ఆధునిక ఇంటిగ్రేటెడ్ మార్కెట్ గా అభివృద్ధి చేయడంపై కమిషనర్ డా. జె అరుణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్ లో ప్రస్తుతం ఉన్న పరిస్థితులు, స్థలాభావం, పార్కింగ్ కొరత, ట్రాఫిక్, పరిసర ప్రాంతాల ప్రజల ఇబ్బందులను తెలియజేస్తూ ఆధునిక ఇంటిగ్రేటెడ్ మార్కెట్ గా అభివృద్ధి చేయడం ద్వారా అందుబాటులోకి వచ్చే సౌకర్యాలను సచిత్రంగా వివరించారు. నిత్యవసరాలు, ఇతర కూరగాయలకు వేరువేరుగా దుకాణాల కేటాయింపు నమూనాలు, మటన్, ఫిష్ కోసం ప్రత్యేక దుకాణాలు, టాయిలెట్స్, ధరల డిస్ప్లే బోర్డులు, బాలింతలకు ఫీడింగ్ రూమ్, వర్షపు నీటి నిర్వహణ, పార్కింగ్ సదుపాయం, గ్రీనరీ వంటి సదుపాయాలతో మార్కెట్ సరికొత్త రూపు రేఖలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. నగర పాలక కౌన్సిల్ సాధారణ సమావేశంలో అజెండా, టేబుల్ అజెండా అంశాలను సభ్యులు చర్చించి ఆమోదించారు. సమావేశంలో మొదటగా చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులైన దగ్గమళ్ల ప్రసాద్ రావు, చిత్తూరు, పూతలపట్టు నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్, డా. కలికిరి మురళీమోహన్ లు చిత్తూరు నగరపాలక సంస్థకు ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఎంపికకు అనుమతి తెలియజేసినట్లు సభ్యులకు తెలిపారు. వార్డుల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను సీఎఫ్ఎంఎస్ పోర్టల్ నుండి తొలగించి సదరు పనులకు 15వ ఆర్థిక సంఘం ద్వారా పీఎఫ్ఎంఎల్ పోర్టల్ నందు అప్లోడ్ చేయుటకు ఇదివరకే ఆమోదించిన కౌన్సిల్ ప్రస్తావనను ర్యాటీఫై చేశారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కలెక్టర్ కు రాసిన లేఖ మేరకు అన్నా క్యాంటీన్ వద్ద నందమూరి తారక రామారావు విగ్రహం ఏర్పాటుకు ఆమోదించారు. స్వచ్ఛభారత్ 2. 0 నిర్వహణ నిమిత్తం నిపుణులను నియమించుకోవడానికి, గంగినేని చెరువు పార్క్ లో గల అమర జీవి పొట్టి శ్రీరాములు విగ్రహం పక్కన ఉన్న ఖాళీ స్థలంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ప్రతిష్టకు మేయర్ వారు తీసుకున్న ముందస్తు ఆమోదంను ర్యాటిఫై చేశారు. చిత్తూరు నగరపాలక సంస్థలోని మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ కొరకు అందిన దరఖాస్తుల నుంచి బి.నాగ కుమార్ ను ఎమ్మెల్యే ప్రతిపాదించగా సభ్యులు ఆమోదించారు. ప్రధాన మార్కెట్ స్థానంలో ఆధునిక వసతులతో కూడిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించుటకు రూ.138.50 లక్షల నిధులను ఖర్చు చేయడానికి ఆమోదించారు. నగరపాలకకు సంబంధించి ఏఎస్ఎం కాంప్లెక్స్, ఎమ్మెస్సార్ కాంప్లెక్స్, జైహింద్, గుర్రప్ప నాయుడు షాపింగ్ కాంప్లెక్స్ నందు ఖాళీగా ఉన్న దుకాణాలకు వేలంపాట నిర్వహించడానికి, నగరపాలక పరిధిలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ మున్సిపల్ వర్కర్లకు రూ.1000 చొప్పున పునరావృతం కాకుండా చెల్లించడానికి, నగరం లోని సీఎంటిఎస్ రోడ్డు పక్కన గాండ్లపల్లి లోని నివాసానికి సంబంధించి మైత్రి నగర్ గా గుర్తించి, మైత్రి నగర్ రోడ్డు 1,2,3,4,5 క్రాసులుగా నేమ్ బోర్డులు ఏర్పాటు చేయడానికి, నగరపాలక సంస్థలో పనిచేస్తూ మరణించిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఎక్స్ గ్రేషియా చెల్లించుటకు కౌన్సిల్ ఆమోదముద్ర వేసింది. సమావేశంలో డిప్యూటీ మేయర్లు ఆర్ చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, సహాయ కమీషనర్ రామకృష్ణుడు, మేనేజర్ గోపాలకృష్ణ వర్మ, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, విభాగాల అధికారులు పాల్గొన్నారు.





ఎక్స్ అఫిషియో సభ్యులుగా ప్రమాణం చేసిన చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు గురజాల జగన్ మోహన్, డా.కిలికిరి మురళీమోహన్‌కు సన్మానం చేస్తున్న నగరపాలక సంస్థ కమిషనర్ అరుణ మునిసిపల్ సిబ్బంది, కార్పొరేటర్లు

# నగరంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** నగరంలో మురికి నీరు డ్రైనేజీ సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా నగర పరిధిలోని స్కావెంజర్స్ కాలనీలో త్రాగు నీటిని, పరిసరాల పరిశుభ్రత, మురుగు నీటి నిల్వ, ఇంటిలోని ఎయిర్ కూలర్, టైర్ లలో నీరు నిల్వ, డ్రైనేజీ లను స్వయంగా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేసి ప్రజలు ప్రతి ఒక్కరూ వారి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఏదైనా జ్వరాలు వచ్చినప్పుడు సత్వరమే సంబంధిత అధికారులకు తెలియజేయలన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వారి సమస్యలు వింటూ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వ, మురుగు నీటి నిల్వ ఉండడం ద్వారా దోమల లార్వా అభివృద్ధి అయి డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా వంటి జ్వరాలు వస్తాయని, ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటిస్తూ ఇంటిలో నిల్వ ఉన్న నీటిని పారబోసి టాంక్ లని డ్రైగా ఉంచుకోవాలని తద్వారా దోమల లార్వా పెరగకుండా నివారించగలమని వారికి అవగాహన కల్పిస్తూ అధికారులను ఆదేశించారు. బాలింతలకు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు వస్తున్నారా అని పౌష్టికాహారం, గుడ్లు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. గుడ్లు మంచి నాణ్యమైనవి పరిశీలన చేసి వెండర్ సరఫరా చేసేలా చూడాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. అనంతరం శివాజీ నగర్ కాలనీ కపిల తీర్థం నుండి వచ్చే కాలువ డ్రైనేజీలో పూడిక తీత, చెత్తాచెదారం తీసివేయడానికి అక్కడి ప్రజలు కోరగా వారంలోపు గార్బేజ్ తీసివేయడం కొరకు చర్యలు చేపట్టి పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ అదితి సింగ్ కు సూచించారు. సదరు కపిల తీర్థం కాలువలోని పూడిక తీత ఆగస్టు నెలలో చేపడతామని అధికారులు వివరించారు. డెంగ్యూ పాజిటివ్ కేసు నమోదైన 12 సంవత్సరాల దినేష్ అబ్బాయి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ త్వరితగతిన కోలుకుంటారని, ఏమి భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇస్తూ, అక్కడే ఉన్న తొట్టె లోని నీరు చాలా రోజులుగా నిల్వ ఉండడంతో దోమలు ఉండడాన్ని గమనించి అప్పటికప్పుడు వాటిని శుభ్రపరిచే విధంగా చర్యలు చేపట్టి ఫ్రైడే డ్రైడే గా వాటర్ ట్యాంకులను, నీటి తొట్టెలను శుభ్రపరచుకోవాలని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎప్పుడైనా జ్వరం వచ్చిన వెంటనే సంబంధిత సచివాలయ సిబ్బంది, ఎమ్మెల్ హెచ్ పి వారికి సమాచారం అందించి చికిత్స తీసుకుంటే త్వరితగతిన కోలుకునే అవకాశాలు ఉంటాయని తెలిపారు. మున్సిపల్ హెల్త్ అధికారులకు సూచిస్తూ డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాలలో సుమారు 200 మీటర్ల వరకు మ్యాలథైన్ స్ప్రే 8 వారాలపాటు చేయాల్సి ఉంటుందని స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ఫాలో అవ్వాలని సూచించారు. అనంతరం దామినేడు పంచాయతీ పరిధిలో ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకు పరిశీలించి వివరాలు ఆరా తీయగా సదరు ట్యాంక్ శుభ్రపరచి క్లోరినేషన్ చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. అక్కడి ప్రజలు డ్రైనేజ్ సమస్య, చెత్త డిస్పోజల్ సమస్యపై కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా ఎంపీడీవోకు మున్సిపల్ కమిషనర్ కు తగు చర్య కొరకు ఆదేశించారు. ఈ సందర్భంగా స్కావెంజర్ కాలనీలో కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఫ్రైడే డ్రైడేగా పాటించాలని డెంగ్యూ, అతిసార వంటివి ప్రబలకుండా నివారణ, నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఉన్నత స్థాయిలో సమీక్షిస్తున్నారని, జిల్లాలో డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, డయేరియా కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో వైద్య, మునిసిపల్, పంచాయితీ రాజ్ శాఖ, తదితర సంబంధిత శాఖల అధికారులు పూర్తి స్థాయిలో సమన్వయంతో పని చేసి నివారణ, నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ లో భాగంగా ఈ నెల 1వ తేదీ నుండి ఆగస్ట్ 31 వరకు రెండు నెలల పాటు ప్రజల్లో పరిసరాల పరిశుభ్రత, త్రాగు నీరు కలుషితం కాకుండా తాగు నీరు శుద్ధంగా ఉండేలా క్లోరినేషన్ తదితర చర్యలు చేపట్టాలన్నారు. ఫ్రైడే డ్రై డే పక్కాగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీహరి, మునిసిపల్ కార్పొరేషన్ హెల్త్ అధికారి యువ రాజ్, మునిసిపల్, డిస్ట్రిక్ట్ ఎపిడమాలజిస్ట్ లావణ్య, వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.






## పులివర్తి నాని చూపిన ఆప్యాయుత మరువలేనిది

**- ఎమ్మెల్యే నానిని కలిసిన అమరావతి రైతులు**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి అమరావతి టు దేవస్థానం కార్యక్రమంలో శ్రీవారి దర్శనానికి వచ్చిన తమను ఆదరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని ఆ రోజు చూపిన ఆప్యాయత మరువ లేనిదని అమరావతి రాజధాని ప్రాంత రైతులు అన్నరు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, తిరిగి రాజధాని అమరావతి పనులు ప్రాణం పోసుకోవాలని గతంలో కోరిన కోరికలు తీరినందున రాజధాని రైతులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మొక్కులు చెల్లించుకునేందుకు తిరుమలకు వచ్చరు. శ్రీవారి దర్శనానంతరం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో వున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని కలసి భారీ మెజారిటీతో విజయం సాధించినందుకు శుభాకాంక్షలు తెలిపి ఆరోగ్య పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులందరిని పేరుపేరున ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించి, కుశల ప్రశ్నలు వేశారు. ఈ సందర్భంగా రాజధాని రైతులు మాట్లాడుతూ మీపైన పోలింగ్ అనంతరం జరిగిన దాడి తమను ఎంతోగానో కలిసివేసిందని వాపోయారు. అమరావతి టు దేవస్థానం కార్యక్రమం ముగింపు సందర్భంగా మీరు అందించిన ఆతిథ్యం తమను ఎంతో ముగ్ధుల్ని చేసిందని రైతులు అన్నరు. మీరు పడ్డ కష్టమే ఎమ్మెల్యేగా గెలుపుకు కారణమైందన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని వారితో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజానీకం కోసం మీ పంట పొలాలను త్యాగం చేసారని, మీ త్యాగం వెలకట్టలేనిదనీ అన్నారు. అమరావతిని కాపాడుకునేందుకు రాక్షస ప్రభుత్వంతో మీరు పోరాడిన తీరు ప్రశంసనీయమని, మీరు పడ్డ కష్టం వర్ణనాతీతం అని అన్నారు. మీపై అనుసరించిన దాస్టికం, రాక్షసత్వం, పైచాచికత్వం కలిసి వైసిపికి ఘోర పరాభవాన్ని అందించిందన్నారు. రాజధానిని కాపాడుకోవడానికి మీరు చేసిన పోరాటం ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో స్వర్ణాక్షరాలతో నిలిచిపోతుందన్నారు. పెద్దయన చంద్రబాబు నాయుడు పాలనలో అమరావతి నిర్మాణం పరుగులు పెడుతుందని నాని అన్నారు.

## పరిశ్రమల్లో స్థానికులకు అవకాశం ఇవ్వాలి



**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని పరిశ్రమల్లో స్థానికులకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఇవ్వాలని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం పెనుశిల నరసింహస్వామి ట్రస్ట్‌బోర్డు మాజి ఛైర్మెన్ తానంకి నానాజి నివాసంలో పరిశ్రమల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిశ్రమలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో తమ ప్రభుఎత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని అందుకనుగుణంగా పరిశ్రమలు నడుచుకోవాలన్నారు. పరిశ్రమలు కూడా స్థానికంగా ఉన్న యువతకు అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో నానాజి, వివిద పరిశ్రమల యజమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఆర్పిబిఎస్ జెడ్పి బాయ్స్ హైస్కూల్‌లో శుక్రవారం 2023. 24 సంవత్సరంలో పదవ తరగతిలో అత్యధిక మార్పులతో సాధించినట ువంటి విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను ఇవ్వడం జరిగింది. ఈ ప్రతిభా పురస్కారాలకు 1989-90 10వ తరగతి విద్యార్థి మిత్రులు అధ్యక్షులు నాగమల్లి రాజశేఖర్. ప్రధాన కార్యదర్శి పత్తి జ్యోతి రావు కోశాధికారి నంగనేటి సుబ్రహ్మణ్యం. సహాయ కార్యదర్శి ఓ గిరిధర్. కార్యవర్గ సభ్యులు అలంధారి మని, మల్లికార్జున కైలాసం రవి, హరీష్, నారాయణ, మునికృష్ణ శ్రీనివాసులు, బిఎస్ రామయ్య, అలాగే ముఖ్య అతిథులుగా వెంకట కృష్ణ. నాగశేషు హైమావతి. ప్రసన్న ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి దుస్సాలువ, గోల్డ్ మెడల్ సర్టిఫికెట్‌తో పాటుగా నగదు బహుమతులను పూల మొక్కను అందించి అభినందించడం జరిగింది. ప్రథమ బహుమతి వీ నీలిమ 58 మార్క్స్ రూ.4000 నగదు, ద్వితీయ బహుమతి ఆర్ హిమ సాగర్ 581 మార్క్స్ 3000 రూపాయల నగదు. తృతీయ బహుమతి సిహెచ్ గణేష్ 580 మార్క్స్ 2500 రూపాయలు నగదు. ప్రత్యేక బహుమతులుగా పిహారిక 574 మార్క్ ఎం గంగాదేవి 574 మార్క్స్ వీరు ఇరువురికి చెరో రెండు వేల రూపాయల నగదుతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుల వారు అధ్యక్షత వహించారు. తోటి సహచర ఉపాధ్యాయ బృందము సిబ్బంది సహకారం అందించారు.

## అన్నదానంలో పాల్గొన్న దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణం లోని సన్నిధి వీధి కీ:శే: తీగల సర్వే శ్వరరావు వర్ధంతి సందర్భంగా కుమారులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం తీగల చిన్న, తీగల హరి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు అభినందనలు తెలిపారు అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అని తెలియజేశారు.



అన్నదాన కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ తీగల సర్వేశ్వరరావు

## డిగ్రీ ప్రవేశాల కౌన్సెలింగ్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు 5 వ తేది నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ జరుగుతున్నది. 10వ తేదీ వరకు విద్యార్థులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయులు రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో బీఎస్సీ, బీకాం, బిఎ కోర్సులలో చేరుటకు విద్యార్థులు అప్లై చేసుకోవచ్చుని, 5 నుంచి ధ్రువపత్రాల పరిశీలన, 11-15 వరకు ఆప్షన్ల ఎంపిక చేసుకోవచ్చు. 19న సీట్లు కేటాయిస్తారు. 20-22 తేదీల్లోగా కాలేజీల్లో రిపోర్ట్ చేయాలి. స్పెషల్ కేటగిరీ అభ్యర్థులకు వి ఐ జి లోని ఎస్ ఆర్ ఆర్, విశాఖలోని వి ఎస్ కృష్ణ, తిరుపతి లోని ఎస్ వి వర్సిటీలో ధ్రువపత్రాల పరిశీలన చేస్తారు.

## కందుల దుర్గేష్‌కి శివయ్య తీర్థ ప్రసాదాలు



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** జనసేనపార్టీ నిడదవోలు శాసన సభ్యులు టూరిజం. సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌ని, రాధేయం గెస్ట్ హౌస్‌లో జనసేనపార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రసాదాలు అందజేయడం జరిగింది.

# భారత క్రిమినల్ చట్టాలపై అవగాహన

**- భారత అడిషనల్ సోలి సీటర్ నరసింహ శర్మ**



నరసింహ శర్మకు స్వాగతం పలుకుతున్న ఐఐటి సిబ్బంది

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారత అడిషనల్ సొలిసిటర్ జనరల్ నంసింహ శర్మ శుక్రవారం తిరుపతి ఐఐటీని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో కొత్తగా అమలులోకి వచ్చిన క్రిమినల్ చట్టాలపై ప్రసంగించారు. జూలై 1, 2024 నుండి అమలులోకి వచ్చిన కొత్త చట్టాల గురించి అవగాహన కల్పించే ప్రయత్నంలో భాగంగా చర్చ జరిగింది. ఐఐటి తిరుపతి డైరెక్టర్ ప్రొపెసర్ శర్మకు స్వాగతం పలికి సంస్థ యొక్క క్యాంపస్ అభివృద్ధి. విజయాలు అవార్డుల గురించి వివరించారు. భారతీయ న్యాయ సంహిత, 2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, 2023, భారతీయ సాక్ష్యా అధినియం, 2023 - అనే మూడు కొత్త చట్టాల యొక్క ముఖ్య లక్షణాలపై శర్మ యొక్క ప్రసంగం దృష్టి సారించింది - ఇది భారతీయ శిక్షా స్మృతి, 1860, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, 1973 స్థానంలో ఉంది. ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, 1872. అతను కొత్త చట్టాల ద్వారా తీసుకు వచ్చిన మార్పులను హైలైట్ చేసాడు, వీటిలో సమయానుకూలంగా న్యాయం అందించడం, పిల్లలు, మహిళలపై నేరాల పట్ల సున్నితత్వం పెరిగింది. ఇ-ఎఫ్ఐఆర్, జీరో ఎఫ్ఐఆర్ గుర్తింపు వంటివి ఉన్నాయి. ఎలక్ట్రానిక్ సాక్ష్యం. ఈ కార్యక్రమంలో మండల అధ్యాపకులు, విద్యార్థులు, న్యాయ నిపుణులు పాల్గొన్నారు. శర్మ యొక్క అంతర్దృష్టి సమర్పణ తర్వాత ప్రశ్నోత్తరాల సెషన్ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొ. రాఘవరావు, ప్రొఫెసర్ డీన్ అడ్మిన్, సుమిత్ బిస్వాస్, రిజిస్ట్రార్, ఐఐటి తిరుపతి. చమన్ మెహతా, పి ఆర్వో ఐఐటి తిరుపతి పాల్గొన్నారు.

# నూతన చట్టాలపై విద్యార్థులకు అవగాహన

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** మాదకద్రవ్యాలు, చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా వాటి వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ శుక్రవారం చైతన్య జూనియర్ కళాశాలలో మహిళా రక్షక పోలీసులు విద్యార్థులకు నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కాలేజీ విద్యార్థులకు ర్యాగింగ్, ఇవి టీజింగ్ ట్రిపుల్ రైడింగ్, బెట్టింగ్, ఆన్లైన్ గేమ్స్ వల్ల కలిగే నష్టాలు తెలియజేస్తూ, దానివలన వారి భవిష్యత్తుకు జరిగే నష్టాన్ని తెలియజేశారు. విద్యార్థులు అనవసరంగా చెడు అలవాట్లు కలిగిన వారితో స్నేహం చేసి భవిష్యత్తు పాడు చేసుకోవద్దని సూచించారు. గంజా మాదకద్రవ్యాల వంటి వాటికి దూరంగా ఉండాలని, ద్విచక్ర వాహనాలలో రేష్ డ్రైవింగ్ చేయకూడదని, లైసెన్సు లేకుండా లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే జరిమన కట్టాల్సి వస్తుందన్నారు. క్రమశిక్షణతో బాధ్యతగా చదువుకుని మీ తల్లిదండ్రులకు సమాజానికి ఉన్నత భవిష్యత్తు కోసం అడుగులు వేయాలని విద్యార్థులకు వివరించారు. అలాగే ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, వారి మాటలకు విలువిచ్చి నడుచుకొని మీ భవిష్యత్తును చక్కదిద్దుకోవాలన్నారు. విద్యార్థి దశ నుంచి మంచి క్రమశిక్షణ కలిగి, చదువుకున్న వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు.





# సింగిల్ విండోలో బదిలీలు ఉండవా..?

**- ఏళ్ల తరబడి ఒకే చోట తిష్ట**
**- కాంగ్రెస్, వైసిపి ప్రభుత్వాలలో కదిలించని వైనం**
**- స్థానిక ఎమ్మెల్యే బదిలీలపై చొరవ చూపాలంటూ పలువురు వినతి**



చవట గుంట సింగిల్ విండో ఇదే

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** సుమారు 15 సంవత్సరాలు బదిలీలు లేకుండా ఒకే చోట తిష్ట వేస్తున్న ఉద్యోగుల తతంగం వెదురుకుప్పం మండలం చవటకుంట సింగిల్ విండోలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు చవట గుంట సింగిల్ విండోలో పనిచేస్తున్న సిబ్బంది కాంగ్రెస్, వైసిపి ప్రభుత్వాల్లో బదిలీలు లేకుండా ఒకే చోట ఉద్యోగం చేస్తున్నారు. దీంతో సొసైటీలో అక్రమాలకు అవకాశాలు ఉన్నట్లు పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏ ప్రభుత్వం వచ్చిన తమను ఏమీ చేయలేరన్న ధీమాతో సిబ్బంది ఉన్నట్లు పలువురు విమర్శిస్తున్నారు. బదిలీలు లేకుండా ఒకే చోట ఉద్యోగం చేస్తుండడంతో రైతులను ప్రలోభాలకు గురి చేస్తున్నట్లు పలువురు విమర్శిస్తున్నారు. సింగిల్ విండో అధ్యక్షులు పదవీకాలం ముగిసిపోయినప్పటికీ వైసీపీ అధికారంలో ఉండడంతో అధ్యక్షులను మార్పు చేయకుండా ఆరు నెలలకు ఒక మారు పొడిగిస్తూ వచ్చారు. దీంతో సింగిల్ విండోలో పనిచేస్తున్న సిబ్బంది తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు అన్న వాదనలు మెండుగా వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పతనమై తెలుగుదేశం ప్రభుత్వం అధికారాన్ని చేపట్టడంతో చవట గుంట సింగిల్ విండోపై గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్ దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒకే చోట తిష్ట వేసిన ఉద్యోగులను బదిలీలు చేసి సింగిల్ విండోలలో ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉందని పలువురు అంటున్నారు. ఎమ్మెల్యే సింగల్ విండోలపై ప్రత్యేకచొరవ తీసుకుని ఉద్యోగులను బదిలీలు చేసి, సింగిల్ విండోలను బలోపేతం చేయాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.



జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందిస్తున్న ఎమ్మెల్యే

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే థామస్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వివిఎం థామస్ శుక్రవారం కలిశారు. ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో కలెక్టర్‌కు ఎమ్మెల్యే పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గం అభివృద్ధిలో వెనకబడి ఉందని, అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్‌ను కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## రాయలసీమ బలిజలకు కాపు కార్పొరేషన్ ఇవ్వాలి

- మంత్రి కందుల దుర్గేష్ కు బలిజ సేన వినతి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాయలసీమ ప్రాంతంలోని బలిజలకు కాపు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని బలిజ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు నివాసంలో రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ విచ్చేసారు. ఈ సందర్భంగా మంత్రికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఘనస్వాగతం పలికారు. అనంతరం బలిజసేన రాష్ట్ర అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ ను మంత్రికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ కు కాపు కార్పొరేషన్ ఛైర్మెన్ పదవికి రాయలసీమ బలిజలకు అవకాశం ఇవ్వాలని వినతి అందజేసి అభ్యర్థించారు. ఎన్నో ఏళ్ళ నుండి రాయలసీమ ప్రాంతంలో బలిజలు అటు ఆర్థికంగా ఇటు రాజకీయంగా అణిచివేతకు గురయ్యారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం బలిజలను చిన్నచూపు చూసిందని, ఒక్క డైరెక్టర్ పదవి కుడా ఇవ్వలేదని ఆవేదనను వెలిబుచ్చారు. యువతను ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కాపు కార్పొరేషన్ చైర్మన్ పదవి బలిజలకు అవకాశం కల్పించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బలిజసేన ప్రధానకార్యదర్శి బెల్లం కొండ సురేష్, తిరుమల అధ్యక్షులు కలల హరిప్రసాద్, తోట జయంతి, కృష్ణయ్య పాల్గొన్నారు.

## శ్రీవారి పోటు కార్యకలాపాలపై ఈవో సమీక్ష



**తిరుమల, మేజర్ న్యూస్:** శ్రీవారి పోటులో లడ్డూ ప్రసాదాలు తయారు చేసే పోటు కార్మికుల విధుల గురించి టీటీడీ ఈవో జె.శ్యామల రావు సుదీర్ఘంగా అధ్యయనం చేశారు. శుక్రవారం సాయంత్రం గోకులం విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో ఈవో, జేఈవో వీరబ్రహ్మంతో కలిసి పోటు కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా, బూంది తయారీ, చక్కర కలపడం, జీడిపప్పును బూందీలో కలపడం, లడ్డును తయారుచేసి, లడ్డు కౌంటర్లోకి పంపడం, లడ్డు ప్రసాదం పంపిణీ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంబంధిత అధికారులు ఈవోకు వివరించారు.ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఏఈవో పోటు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి ఘన సత్కారం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** తిరుపతి పర్యటనకు వచ్చేసిన పర్యటక శాఖ మంత్రి కందులు దుర్గేష్ ను శుక్రవారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం పరిశీ లకులు చిట్టిబాబు, నగర అధ్యక్షులు చినబాబు, రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ, మునిశేఖర్ రాయల్, విశ్వనాథం ఉన్నారు.

## టిడిపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల సమావేశం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నగర పరిధిలోని 31వ డివిజన్ నుంచి 40 డివిజన్ వరకు టిడిపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, యూనిట్, బూత్ ఇన్చార్జుల సమా వేశం శుక్రవారం తిరుపతి నియోజక వర్గ ఇన్చార్జి సుగుణమ్మ నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి వార్డులోని సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కార గురించి సుదీర్ఘంగా చర్చించారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని సుగుణమ్మ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర నాయకులు పుష్పవతి యాదవ్, నగర అధ్యక్షుడు చినబాబు, మునిశేఖర్ రాయల్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖ సినీ దర్శకుడు అనిల్ రావిపూడి



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారిని ప్రముఖ సినీ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలు ను అందజేశారు. ఆలయం వెలుపల అనిల్ రావిపూడి మీడియాతో మాట్లాడుతూ భగవంత్ కేసరి సినిమా అనంతరం శ్రీవారికి మొక్కులు చెల్లించుకోవాలి అనుకున్నామన్నారు. అనుకోని కారణాల వల్ల అప్పుడు మొక్కులు చెల్లించుకోలేక పోయామన్నారు. నేడు ఆ మొక్కులు స్వామి వారికి సమర్పించామని తెలిపారు. దిల్ రాజు బ్యానర్ లో హీరో వెంకటేష్ తో సినిమా మొదలు పెట్టాంమన్నారు. వెంకటేష్ తో ఇది నా మూడవ చిత్రమని తెలిపారు. 2025 సంక్రాంతికి నవ్వులతో ముంచెత్త డానికి మీ ముందు రాబోతున్నామని తెలియజేశారు. ఇది ఎఫ్4 కాదు వేరొక జోనర్ లో ట్రై చేస్తున్నామన్నారు. హిలేరియస్ కామెడీ ఎంటర్టైనర్ గా ఉండనుందని పేర్కొన్నారు.

# అభివృద్ధి పనులను కౌన్సిల్లో ఆమోదిసాం

## - కమిషనర్ అదితిసింగ్



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** నగరంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను కౌన్సిల్ సమావేశంలో చర్చించి ఆమోదిస్తామని నగర పాలక సంస్థ కమిషనర్ అదితిసింగ్ అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్లో వున్న కర్నాల వీధి, రైల్వే అండర్ బ్రిడ్జ్, రైల్వేస్టేషన్ కార్నర్ నుండి కస్తూరి భాయ్ సందు, పల్లివీధి పరిసరాలను కార్పొరేటర్, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు నరసింహాచారితో కలిసి పరిశీలించారు. రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మించడం సంతోషమని, అయితే కస్తూరి బాయ్ సందు నుంచి పల్లివీధికి ప్రజలు తిరిగేందుకు ఇబ్బందిగా వుందని, ఈ విషయాన్ని కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చి బ్రిడ్జి వద్ద నడక దారి బ్రిడ్జ్ నిర్మించేందుకు ఆమోదం తెలిపిన ఇంత వరకు పనులు ప్రారంభించలేదని కమిషనర్ కు నరసింహచారి వివరించారు. కమిషనర్ స్పందించిన పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. కస్తూరి బాయ్ వీధిలో కాలువ వుండేదని తిరిగి ప్రజల కోసం నిర్మించాలని కమిషనర్ ను కోరారు. దీనిపై కమిషనర్ స్పందించి కాలువ నిర్మాణానికి నివేదికను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. రైల్వేస్టేషన్ బయట కస్తూరి భాయ్ సందు మొదట్లో టాయ్ లెట్లను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు శుభ్రంగా వుంచాలని సూచించారు. పల్లివీధిలోని ప్రాధమిక పాఠశాల లోపలికి వెళ్లి చేయాల్సిన పనులను తెలుసుకున్నారు. అనంతరం మంచినీళ్ళ గుంటను పరిశీలించి అందులోని నీరు పరిశుభ్రంగా వుండేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చిస్తామన్నారు. అక్కడే వున్న కర్మక్రియలు జరిపే స్థలాన్ని పరిశీలించారు, కర్మక్రియలకు కొంచెం విశాలమైన భవనం కావాలని 25వ డివిజన్ కార్పొరేటర్ నరసింహాచారి, 23వ డివిజన్ కార్పొరేటర్ ఆది లక్ష్మి కుమారుడు మోహన్ కోరారు, పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామని కమిషనర్ అదితిసింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డిసిపి శ్రీనివాసులు రెడ్డి, డిఈలు మహేష్, తేజశ్వీ, శానిటరీ సూపర్ వైజర్ చెంచెయ్య, శానిటరి ఇన్స్పెక్టర్ గోపి పాల్గొన్నారు.

# తిరుపతిలో సమస్యలు పరిష్కరించండి

- జిల్లా కలెక్టర్ కు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ వినతి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** తిరుపతిలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్‌ను కోరారు. జిల్లా నూతన కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, టిడిపి నేతలతో జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతిలోని పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలోనే అధికారులతో సమావేశమై సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు చిట్టిబాబు, నగర అధ్యక్షులు చినబాబు, రాష్ట్ర నాయకులు సూరసుధాకర్‌రెడ్డి, బుల్లెట్ రమణ, మన్యం శ్రీనివాసుల, జిల్లా నాయకులు మునిశేఖర్ రాయల్, కొట్టె హేమంత్ రాయల్, నగర నాయకులు విశ్వనాధం, వెంకటేష్ కార్యకర్తలు ఉన్నారు.

# కలెక్టర్‌కు వైద్య అధికారులు శుభాకాంక్షలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ కు జిల్లా వైద్యాధికారులతో కలిసి ఎస్వీ వైద్య కళాశాల అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ ను ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య ప్రిన్సిపల్ డాక్టర్ పి.ఏ. చంద్రశేఖరన్, రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు, ప్రసూతి వైద్యశాల సూపరిటెండెంట్ డాక్టర్ పార్థసారధి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. రుయా హాస్పిటల్ లో డాక్టర్లు అందరూ అందుబాటులో ఉండాలని, రాబోవు రోజులలో వర్షాకాల సూచనలు ఎక్కువగా ఉన్నందున అంటువ్యాధులు, జ్వరాలు విరోచనాలు వ్యాధులు విజృంభించే అవకాశాలు ఉన్నాయిన్నారు. వైద్యులందరూ అప్రమత్తంగా ఉండాలని, వెంటనే రుయా ఆసుపత్రి సమావేశం ఏర్పాటు చేయాలని రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ కు జిల్లా కలెక్టర్ సూచించారు. రుయా సూపరిటెండెంట్ వెంటనే తగు చర్యలు అన్నీ తీసుకుంటామని, జిల్లా వైద్యాధికారి తో చర్చించుకుని ఒకటి రెండు రోజుల్లో ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీహరి, ఎస్వీ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు (పరిపాలన), డాక్టర్ సునీత (అకాడమిక్), డాక్టర్ సత్యనారాయణ మూర్తి, రుయా ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ రమేష్, చాణిక్య, ఎస్ వి వైద్య కళాశాల పి ఆర్ ఓ.వీర కిరణ్ పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థులపై విజిలెన్స్ దాడి దారుణం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** టీటీడీలోని బీసీ విద్యార్థులు, బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం టిటిడి ఈవో ను కలిసేందుకు వెళ్లిన బిసి విద్యార్థి విభాగ నేతలను విజిలెన్స్ అడ్డుకొని దాడి చేయడం దారుణమని ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ యు నాగేశ్వరరావు మండిపడ్డారు. శుక్రవారం బీసీ ఉద్యోగులు, విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి ఈవో శ్యామల రావును కలిచేందుకు విద్యార్థి సంఘం నేతలు వెళ్లారు.

పరిపాలన భవనం ఎదుట విద్యార్థి సంఘం నేతను విజిలెన్స్ సిబ్బంది అడ్డుకున్నారు. సమస్యలు పరిష్కారానికి అధికారులు కలవడం తప్పేంటని వాదించారు. విజిలెన్స్ అధికారులు రౌడీ లాగా వ్యవహరిస్తూ విద్యార్థి సంఘం నేతలపై దాడికి పాల్పడడం సమంజసం కాదన్నారు. టీటీడీ పరిపాలన భవనం ఎదుట ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.యూ. నాగేశ్వరరావు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో బీసీ విద్యార్థుల, ఉద్యోగుల సమస్యలు విన్నవించుకుంటామని టీటీడీ ఈఓ శ్యామలరావు దృష్టికి తీసుకెళ్తామని పరిపాలన భవనంకు వెళ్తే టీటీడీ విసులెన్సు అధికారులు రౌడీలు లాగా వ్యవహరిస్తూ బీసీ విద్యార్థి సంఘనాయకులపై దాడులు చేయడం దారుణమైన విషయమన్నారు. టీటీడీ అధికారులు బీసీ విద్యార్థుల, ఉద్యోగుల సమస్యలు వినే పరిస్థితిలో కూడా లేరు అని అన్నారు. టీటీడీ పరిపాలన భవనంలో అధికారులు వుండేది సమస్యలు పరిస్కారించడానికే తప్ప వాళ్ళు కాలయాపనం చేయడానికి కాదు అని అన్నారు. అదేవిధంగా గతంలో విజిలెన్స్ అధికారుల తప్పుల వల్ల ఎస్వీ ఆర్ట్స్ కాలేజ్ లో ఒక విద్యార్థి ప్రాణం కోల్పోయిందన్నారు. రౌడీలుగా వ్యవహరిస్తున్న టిటిడి విసులెన్సు అధికారులుపై తక్షణమే ఈఓ స్పదించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బేఖాతర్ బేకరి

**నాణ్యత లేని తినుబండారాలు విక్రయం**

**అపరిశుభ్రత ఆహారం తినడంతో అస్వస్థత**

**బాధితులు ఆహార భద్రత అధికారులకు ఫిర్యాదు**

**ఆహార భద్రతా అధికారులు తనిఖీ**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నాణ్యత లేని అపరిశుభ్రత ఆహారం విక్రయించిన శ్రీ బెంగళూరు బేకరీ స్వీట్ అండ్ శావరీస్ దుకాణంపై ఆహార భద్రతాధికారి నాగేంద్ర ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ నగరంలోని స్థానిక రామ్ నగర్ కాలనీ నందు గల శ్రీ బెంగళూరు బేకరీ స్వీట్ అండ్ శావరీస్ దుకాణంలో గత నెల 26వ తేదీ రామ్ నగర్ కాలనీ నందు నివాసం గల బాల సుబ్రహ్మణ్యం తన కుమారుడికి వెజ్‌పఫ్‌ను కొనుగోలు చేసి ఇచ్చారని, పఫ్ తిన్న బాల సుబ్రమణ్యం కుమారుడు తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో తమకు పిర్యాదు చేశారని ఇందులో భాగంగా శ్రీ బెంగళూరు బేకరి స్వీట్స్ అండ్ సేవారీస్ దుకాణంను ఆకస్మిక తనిఖీ చేసి, అందులోని కొన్ని తినుబండారాలను ల్యాబ్‌కు శాంపుల్ కోసం పంపడం జరిగిందన్నారు. 15 రోజులలో ల్యాబ్ నుంచి వచ్చే రిపోర్ట్స్ ఆధారంగా దుకాణ యజమాని నాగభూషణంపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గత మూడు సంవత్సరాలుగా సంబంధిత దుకాణం ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతి పొందలేదని తెలిపారు. ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అపరిశుద్ధ్యతమైన ఆహారం తీసుకోవడం కారణంగా తీవ్రమైన ఆరోగ్య పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు.






# టూరిజం హోటల్ ప్రారంభం

**హోటల్ ప్రారంభించిన టూరిజం శాఖా మంత్రి కందుల దుర్గేష్**

**టూరిజం ప్యాకేజీల ద్వారా తిరుమలకు వచ్చే భక్తులకు త్వరగా దర్శనహయ్యేందుకు చర్యలు**



**తిరుమల, మేజర్‌న్యూస్:** టూరిజం ప్యాకేజీల ద్వారా తిరుమలకు వచ్చే భక్తులకు త్వరగా దర్శనం అయ్యేందుకు చర్యలు తీసుకుంటామన్నారు ఏపీ టూరిజం మంత్రి కందుల దుర్గేష్. శుక్రవాకం ఆయన తిరుమలలో ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవరాగం హోటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టూరిజం దర్శనాలకు అధిక సమయం పడుతోందని భక్తుల నుండి ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. ఈ అంశాన్ని టీటీడీ దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా దర్శనం అయ్యేలా చర్యలు చేపడతామన్నారు. తిరుమలలో హోటల్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, టీటీడీ నిర్ణయించిన ధరలకే ఆహ్లాద కరమైన వాతావరణంలో నాణ్యమైన ఆహారం అందిస్తామన్నారు. ఆహార నాణ్యత కోసం ప్రైవేటు వ్యక్తుల సహకారం కూడా తీసుకుంటా మన్నారు. ఏపీలో టూరిజంను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామ న్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే టూరిజంను అభివృద్ధి చేయ వచ్చని, కానీ గత ప్రభుత్వం టూరిజంను పట్టించుకోలేదని ఆరోపించారు. టూరిజం శాఖలో పెండింగ్ లో ఉన్న అన్ని పనులను పూర్తి చేస్తామన్నారు. తిరుపతిలో ఉన్న 30 ఎకరాల టూరిజం స్థలంలో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. కేంద్ర ప్రభుత్వానికి కూడా టూరిజంలో ఏపీ ప్రాముఖ్యత గురించి తెలుసని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ కూడా టూరిజం పై ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పారు. కేంద్రం నుండి కూడా నిధులు తీసుకొచ్చి ఏపీలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.

# అంతర్రాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్ట్

**రూ.5లక్షల విలువ గల తొమ్మిది మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్న వి.కోట పోలీసులు**

**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోట మండలం పాపేపల్లి జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తున్న సిఐ లింగప్ప. ఎస్ఐ బాబు వారి బృందం. పాపేపల్లి సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా పల్సర్ బైక్ లో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వాహనంలో రావడంతో అనుమానంతో పోలీసులను వారిని గమనించి నిలపగా ఆపకుండా అతివేగంతో వెళ్లడంతో అనుమానం వచ్చిన పోలీసులు వెంబడించి వాళ్లని పట్టుకొని విచారించగా ద్విచక్ర వాహనాలు దొంగతనాలకు పాల్పడుతున్నారని, వాళ్ళు చెప్పడంతో వాళ్ళని పోలీస్ స్టేషన్ తరలించి విచారించగా తమిళనాడు రాష్ట్రం పేర్నంబట్ సమీపంలో తొమ్మిది ద్విచక్ర వాహనాలను పెట్టినట్లు.పోలీసులు విచారణ లో తేలడంతో అక్కడికి వెళ్లి చూడగా ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని ఈరోజు నిందితులను అరెస్టు చూపించి రిమాండ్‌కు తరలించారు. అనంతరం డీఎస్పీ రఘువీర్ విష్ణు మాట్లాడుతూ చిన్న వయసు లోనే జల్సాలకు అలవాటు పడి ఇలా ద్విచక్ర వాహనాలు దొంగతనాలు పాల్పడుతున్న యువకులు. వాళ్ల భవిష్యత్తులో నాశనం చేసుకోవడం మంచి పద్ధతి కాదని డిఎస్పి సూచించా రు. ఈరోజు పట్టుబడ్డ యువకులు కూడా చిన్న వయసులో ఉన్నవాళ్లే ప్రభు, కార్తీక్ వీళ్ళ వయసు 25 సంవత్సరాలు. వీళ్లను రిమాండ్ తరలిస్తామన్నారు. దీనికి కృషిచేసిన వి.కోట సిఐ లింగప్ప, ఎస్సై, పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపి. ఎస్పీ చేత రివార్డ్ అందజేస్తామని డీఎస్పీ అన్నారు.




# ప్రజా సమస్యల అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

**సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రజలకు అవగాహన కల్పించాలి**

**జింక్ మాత్రలు, ఓఆర్ఎస్ ప్యాకెట్ల తగినంత నిల్వతో పంపిణీకి చర్యలు : జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అందిన అర్జీలకు ప్రాధాన్యతిస్తూ త్వరగా పరిష్కారం చూపాలని, స్టాప్ డయేరియా క్యాంపెయిన్ పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, సీజనల్ వ్యాధులు, డయేరియా తదితర అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షిస్తూ మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలు, తహశీల్దారులు, ఎంపీడీవో లు, పంచాయతీ రాజ్ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన జిల్లా పురోభివృద్ధిలో అధికారులు అందరూ అంకిత భావంతో, బాధ్యతగా సమన్వయంతో పని చేసి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని, ఈ ఆఫీస్ అమలు చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అందిన అర్జీలపై సంబందిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా దృష్టి పెట్టాలన్నారు. రీ ఓపెన్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. జిల్లాలో డయేరియా కేసులు, సీజనల్ వ్యాధులు నియంత్రణ లక్ష్యంగా వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్టాప్ డయేరియా క్యాంపెయిన్ లో భాగంగా 0-5 సంవత్సరాల వయసు గల పిల్లలకు జింక్ మాత్రలు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీని వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు చేపట్టాలని తెలిపారు. డయేరియా కేసులను గుర్తించి జిల్లా వ్యాప్తంగా మెడికల్ క్యాంపులు నిర్వహించి స్టాప్ డయేరియా ప్రోగ్రాం పై దృష్టి పెట్టాలన్నారు. గ్రామ, పట్టణాలలో మంచి నీటి ట్యాంకులను శుభ్రం చేయడం, క్లోరినేషన్ పనులను, మంచినీటి పైపు లైన్లు లీకేజీ లేకుండా చర్యలు చేపట్టి డయేరియా నియంత్రణకు కృషి చేయాలనితెలిపారు. డయేరియా కేసుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య, ఆర్డబ్ల్యుఎస్, ఐసిడిఎస్, విద్యాశాఖ సంబందిత శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అలాగే దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటి ప్రచారం నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీవోలు, తహసీల్దార్‌లు, లైన్‌డిపార్ట్మెంట్ అధికారులు డయేరియా నియంత్రణకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పెంచల కిషోర్, జిల్లా అధికారులు, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## మార్కెట్, పార్కింగ్ స్థలాలకు టెండర్లు స్వీకరణ : కమిషనర్



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని మార్కెట్లకు, పార్కింగ్ స్థలాలకు సీల్డ్ టెండర్లు, బహిరంగ వేలమునకు 13-7-24 నుండి ధరఖాస్తు చేసుకో వచ్చునని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ ఐఏఎస్ ఓక ప్రకటనలో తెలిపారు. ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ సముదాయము, రామచంద్ర గుంటకట్ట కూరగాయల మార్కెట్, జంతు వధశాల, పార్కింగ్ స్థలాలకు మార్చి 31, 2025 వరకు రుసుము వసూలు చేసుకొనుట కొరకు సీల్డ్ టెండర్, బహిరంగ వేలము నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ నెల జూలై 16వ తేది పూర్తి చేసిన టెండర్లను స్వీకరిస్తామని, తదుపరి సీల్డ్ టెండర్, బహిరంగ వేలము పద్ధతిలో ఈ నెల జూలై18వ తేది ఉదయం 11 గంటలకు నిర్వహిస్తామని, పూర్తి వివరాలకు నగరపాలక సంస్థ కార్యాలయంలో సంప్రదించవచ్చని కమిషనర్ అదితిసింగ్ ఐఏఎస్ తెలిపారు.

# రహదారి ఆక్రమణ తొలగించండి

### -రెవెన్యూ కార్యాలయం ఎదుట గ్రామస్తులు నిరసన


పెనుమూరు తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేస్తున్న గెండపూడి వాండ్ల ఊరు గ్రామస్తులు

**పెనుమూరు, మేజర్ న్యూస్:** గ్రామానికి వెళ్లే రహదారిని ఓ వ్యక్తి ఆక్రమించుకుని రోడ్డుకు అడ్డంగా ఎవరు పశువుల పాకం ఏర్పాటు చేస్తున్నాడని శుక్రవారం పెనుమూరు తాసిల్దార్ కార్యాలయం ఎదుట మండలంలోని చిప్పారపల్లి పంచాయతీ గంధపుడి వాళ్ళ ఊరు గ్రామస్తులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు పెనుమూరు తాసిల్దార్ సుభద్ర కు వినతిపరచమని చేశారు. చిప్పారపల్లి పంచాయతీ గంధపుడి వాళ్ళ ఊరు గ్రామానికి వెళ్లే రహదారి అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దౌర్జన్యంగా రహదారి స్థలాన్ని ఆక్రమించుకుని రోడ్డు గడ్డం గా వ్యవసాయ బోరు, పశువుల పాకాను ఏర్పాటు చేయడంతో గ్రామానికి వచ్చే వాహనాలు, పాఠశాలకు వెళ్లే బస్సు, పాల వ్యాను వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నామని, ఈ విషయమై రెవెన్యూ అధికారులకు చేయడంతో స్థల పరిశీలనకు వచ్చిన గ్రామ సచివాలయం సర్వే అధికారిని అవమానించడంతోపాటు దౌర్జన్యానికి పాల్పడ్డారు తహశీల్దార్ వివరించారు. రహదారి స్థలాన్ని ఆక్రమించుకుని ఏర్పాటు చేసిన పశువుల పాకను తొలగించి, రహదారి స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై చట్టరీత్యా చర్యలను చేపట్టాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్, ప్రకాష్, సుశీల, త్యాగరాజులు, రమేష్, సావిత్రి, జ్యోతి, వాసు ,దేవరాజులు, లోకేష్, శాంతి,రాణి, వినోద్ కుమార్, జయచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా కానుక పంపిణీ



**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు శుక్రవారం కుప్పం మండలం పైపాళ్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థుల కు ప్రభుత్వం తరుపున విద్యా కానుకలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, నియోజకవర్గ మొదలియార్ సాధికార సమితి అధ్యక్షులు మునిరత్నం, గ్రామ పెద్దలు స్వామినాధన్, భరణి, గోవిందస్వామి, దాము, పాఠశాల కమిటీ చైర్మన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లీకులను అరికట్టండి


కలుషితమైన నీటి బోరు

**బుచ్చి నాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్త కండ్రిగ గ్రామంలో ప్రస్తుతం ఉన్నటువంటి తాగునీటి పైపులు లీకేజీలకు అధికంగా ఉండడం వలన తాగునీరు కలుషితమై గ్రామస్తులు రోగాల బారిన పడుతున్నారు. రాబోయే వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకుని త్రాగునీరు పైపుల మరమ్మతులు చేయాలని గ్రామంలో ప్రజలు అనారోగ్యాలకి గురవుతారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవచూపాలని గ్రామస్థులు కోరడమైనది.

## 104 సిబ్బంది సమస్యలు పరిష్కరించండి

### - ఎమ్మెల్యేకి వినతి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పనిచేస్తున్న 104 సిబ్బంది తమ సమస్యలను పరిష్క రించాలని కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఉద్యోగులు కలసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. 104 సేవలు సర్వీస్ ప్రొవైడర్లచే కాకుండా ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా నిర్వ హించాలి. వేతనాలను నెల నెల సకాలంలో చెల్లించాలి 104 ఉద్యోగులను అప్కాస్ చేర్చి ఉద్యోగ భద్రత కల్పించాలి. పైస మస్యలను ఎమ్మెల్యేకి వివరించి వారు సమస్యలపైన సాను కూలంగా స్పందించడం జరిగింది.

## చెరువుకు నీళ్లు ఇప్పించండి సారు



**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని జీలపాటూరు గ్రామానికి చెందిన రైతులు మా చెరువుకి నీళ్లు నీళ్లు ఇప్పించండి సార్ అంటూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ కు జీలపాటూరు గ్రామ చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షులు అరూరు రమణయ్య ఆధ్వర్యంలో రైతులు వారికి వినతిపత్రం అందించారు. శ్రీకాళహస్తి స్వర్ణముఖి ప్రాజెక్టు నుండి చావాలి చెరువు సప్లై ఛానెల్ నుండి జీలపాటూరు సప్లై చెరువు నీరు గతంలో బాగ అందుతుందని ఇటీవల నాయుడుపేట పూతలపట్టు రోడ్డు విస్తరణ లో భాగంగా పెళ్లకూరు పెట్రోల్ బంక్ నందు, చిల్లకూరు సబ్ స్టేషన్ నందు రోడ్డు విస్తరణ కు కొంత భూమి శేఖరించడంతో జీలపాటూరు చెరువుకు నీళ్లుఆగిపోవడం జరిగిందని రైతులు వినతి పత్రం ద్వారా జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనివల్ల జీలపాటూరు గ్రామ పంచాయతీ లోని రైతులు పంట పొలాలకు నీరు అందక రానున్న రోజుల్లో తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని అధికారులకు రైతులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షులు కందమూడి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త శానంపురి గోపికి నివాళి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని, నెత్త కుప్పం పంచాయతీలో చురుకైన కార్యకర్త శానంపురి గోపి (45)ను కోల్పోవడం చాలా బాధాకరమని మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి అన్నారు. నెత్త కుప్పం దళిత వాడకు చెందిన గోపి అకాల మృత్యువాత పడిన విషయం తెలుసుకొని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు తిరుమలరెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గిరినాయుడుతో కలిసి గోపి భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గోపి కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపి మృతి చెందటం వారి కుటుంబంతో పాటు పార్టీకి కూడా తెరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ అన్ని విధాల వారి కుటుంబాన్ని ఆదుకుంటుందని చెప్పారు. ఆ ఈ కార్యక్రమంలో ఆనంబట్టు ధన శేఖర్, జయచంద్ర నాయుడు, మురళి నాయుడు, రెడ్డప్ప నాయుడు, చిన్న స్వామి రెడ్డి, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



## టీడీపీ అభివృద్ధికి కృషి చేసిన వారికే ప్రథమ ప్రాధాన్యత

### - మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేసిన తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ రాజసిం హులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజసింహులు మాట్లాడుతూ శుక్రవారం నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల ఆధ్వర్యంలో వైకాపా కార్పొరేటర్లు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారన్నారు. వైకాపా కార్పొరేటర్ లందరూ చిత్తూరు నగర అభివృద్ధి కోసం స్వచ్ఛందంగా ముందుకు రావడం జరిగిందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి కూటమి పార్టీలకు రాష్ట్ర ప్రజలు 164 నియోజకవర్గాలలో గెలుపును చేకూర్చారని, ప్రజాభీష్టం మేరకే వైకాపా కార్పొరేటర్లు తెలుగుదేశం పార్టీలో చేరి నగర అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల నుంచి 2024 సార్వత్రిక ఎన్నికల వరకు తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం పోరాడిన తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు తెలిపారు.

## శ్రీవారి సేవలో అషూరెడ్డి



తిరుమల, మేజర్‌న్యూస్: సోషియల్ మీడియా ఇన్ ఫ్లూయన్సర్ అషూ రెడ్డి శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీఐపీ బ్రేక్ సమయంలో ఆమె స్వామివారి సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం ఆలయం బయటకు వచ్చిన అషూరెడ్డితో ఫోటోలు దిగేందుకు భక్తులు పోటీపడ్డారు.

## శ్రీవారిని దర్శించుకున్న రేమాండ్స్ గ్రూప్ అధినేత గౌతమ్ సింఘానియా



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారిని రేమాండ్స్ గ్రూప్ అధినేత గౌతమ్ సింఘానియా శుక్రవారం దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారిసేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టువస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారిని దర్శించుకున్న టాటా గ్రూప్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని టాటా గ్రూప్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ దర్శించుకున్నారు. గురువారం వేకువజాము శ్రీ వెంకటేశ్వర స్వామికి నిర్వహించే అభిషేక సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానం తరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో చంద్రశేఖరన్‌కు వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలును అందజేశారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు . మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

**ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు**

కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గౌరవంగా పదవీ విరమణ పొందడం అదృష్టం



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ప్రజలు కోసం అహర్నిశలు కృషిచేసి గౌరవ ప్రదంగా పదవీ విరమణ పొందడం అదృష్టమని నాయుడుపేట రూరల్ సీఐ జగన్ మోహన్ రావు అన్నారు. గురువారం నాయుడుపేట పట్టణంలో ఏవిఎస్ కన్వెన్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. పెళ్లకూరు మండల అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్‌గా పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కిలివేటి సుబ్రహ్మణ్యం, ఏఎస్సై కె. వెంకట రామ రాజు తన పదవీ కాలం ముగియడంతో తన పదవికి విరమణ చేపట్టారు. ఈ సందర్బంగా నాయుడుపేట టౌన్ సీఐ శ్రీనివాసులు రెడ్డి, రూరల్ సీఐ జగన్ మెహన్ రావు పూలమాల వేసి శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీ కృష్ణా రెడ్డి, మాధవ్ రెడ్డి, నాయుడుపేట టౌన్ ఎస్సై గోపి, పెళ్లకూరు ఎస్సై శ్రీకాంత్, దొరవారిసత్రం ఎస్సై తిరుమల రావు, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో సేవ కార్యక్రమాలు

**గూడూరు, మేజర్ న్యూస్:** గూడూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు చోట్ల సేవా కార్యక్రమములు నిర్వహించారు. శుక్రవారం ఉదయం చిల్లకూరు మండలం ముత్యాలపాడు ప్రాథమిక పాఠశాల నందు పిల్లలకు మంచినీరు త్రాగుటకు ప్యూరిట్ అందించారు. అనంతరం గూడూరు బాలసదన్ లో పిల్లల బట్టలను ఉతుకుటకు వాషింగ్ మిషన్ వార్డన్ కోరిక మేరకు అందించడమైనది. వీటిని లయన్స్ క్లబ్ అధ్యక్షులు రవిచంద్ర మరియు సభ్యుల సహకారంతో అందించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా వచ్చిన భయ్యా రవికుమార్ పాస్ట్ లయన్స్ గవర్నర్ చేతుల మీదుగా అందించడమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు లయన్స్ క్లబ్ సేవలు అన్ని క్లబ్బులకు ఆదర్శనీయమని పేద విద్యార్థులకు అనాధ పిల్లలకు వారు చేస్తున్న సేవ స్లాగనీయమని తెలిపారు. డిస్ట్రిక్ట్ చైర్మన్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ అధ్యక్షులు రవిచంద్ర క్లబ్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమ ములను అభినందిస్తూ వారి కోరిక మేరకు ఈ లయన్స్టిక్ ఇయర్ లో కూడా రవిచంద్ర రెడ్డిని అధ్యక్షులుగా శివయ్యను సెక్రటరీగా వీరేంద్రనాథ్ ను ట్రెజరర్ గా కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం లైన్స్ క్లబ్ అధ్యక్షు డు రవిచంద్ర రెడ్డి అధ్యక్షతన నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్మన్ మల్లెమాల మురళి రెడ్డి గూడూరు లయన్స్ క్లబ్ పూర్వపు అధ్యక్షులు సోమిశెట్టి సంచురామయ్య జక్కంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కళ్యాణ సాయి జగదీష్ రూపేష్ రెడ్డి మదనమేటి రమణయ్య మరియు లయన్స్ క్లబ్ సభ్యులు అక్కడ రమణయ్య డాక్టర్ చంద్రహాస్ రాధాకృష్ణ నెల్లూరు నుంచి వచ్చిన లయన్ సునీల్ విద్యార్థులు ఉపాధ్యాయులు బాలసదును వార్డెన్ అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలు పురుగుల మందు అందించాలి



**పలమనేరు మేజర్‌న్యూస్ :** రూరల్ మండలం లోని కులమాసనపల్లె గ్రామంలో ఉన్న స్పెషల్ కమిషనర్ ఆఫ్ అగ్రికల్చర్ గుంటూరు వారి ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీ బృందం వారు భూమి ఆగ్రో బయో ఫ్యూచర్ ప్రైవేట్ లిమిటెడ్ కుల మాసనపల్లె గ్రామం నందు తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ ఆకస్మిక తనిఖీ బృందంలో జి శివ నారాయణ, డిపి డి, ఎస్ పి ఎస్ ఆర్ నెల్లూరు జిల్లా చంద్రశేఖర్ విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు స్థానిక వ్యవసాయ అధికారి సి సంధ్య వారితో కలసి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి తయారీ పరికరాలను ముడి సరుకులను తయారుచేసిన బయో స్టిములేంట్స్ స్టాకును పరిశీలించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలు పురుగుల మందులు అందజేయాలని తెలిపారు. అగ్రి బయో ఫ్యూచర్ ప్రైవేట్ లిమిటెడ్ఉత్పత్తి కేంద్రాన్నివాటిలోఉత్పత్తి చేస్తున్న బయో స్టిములెంట్ ఎరువుల వివరాలను వాటి నాణ్యత ప్రమాణాలు సంస్థ యొక్క ఉత్పత్తి సామర్థ్యం గూర్చి వివరాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు.

# మండలం లోని ముఖ్య ఆలయాలను పరిశీలించిన దేవాదాయ శాఖ అధికారులు



**శాంతిపురం మేజర్ న్యూస్:** శాంతిపురం మండలం కర్లగట్ట లోని ప్రాముఖ ధర్మరాజుల స్వామి దేవాలయం మరియు రాళ్ళబూదుగూరు లోని అతి పురాతన శ్రీ కోదండరామ స్వాముల వారి దేవాలయాలను అభివృద్ధి చేయడానికి దేవాదాయ శాఖ అధికారులు ఆలయాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి పరిశీలించారు. కుప్పం నియోజకవర్గంలో నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో భాగంగా నియోజకవర్గం లోని ముఖ్యమైన దేవాలయాలను అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గంలోని పలు దేవాలయాలను అభివృద్ధి పరచడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోవాలి ఆదేశించారు. ఇందులో భాగంగా కర్లగట్ట లోని ధర్మరాజుల స్వామి దేవాలయం మరియు రాళ్ళబూదుగూరు లోని పురాతన శ్రీ కోదండరామ స్వాముల వారి దేవాలయాలను అధికారులు పరిశీలించారు. త్వరలోనే దేవాలయ అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారి యొక్క ఆనందాన్ని వ్యక్తం చేస్తూ చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సహాయక కమీషనర్ నెహ్రూ అమరావతి , డి ఇ చక్రధర్ ,ఏఇ ఆనంద్ ,సహాయక ఏఇ ధుర్గప్రసాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్ర శేఖర్, పివి నాగరాజు,చంద్రశేఖర్, ఆర్ఎస్ మని, రుద్రప్ప, గోపాల్, గిరిధర్, బసవరాజు, జయరాజు, శరన్ కుమార్, కుమార్, జయరాజ్,సురేష్, సర్పంచ్ లక్ష్మీ మురుగేష్, ఎం ఆర్ నారాయణ, వాజిద్, మురళి, ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు ,దేవాలయ ప్రధాన అర్చకులు రాజగోపాల్ బట్టర్ తదితరులు పాల్గొన్నారు.

# టీచ్ టూల్ శిబిరాన్ని సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి



**పలమనేరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1వ తేదీ నుండి 6 మండలాలైన పలమనేరు, గంగవరం, పెద్దపంజాని, చౌడేపల్లె, సదుం, సోమలకు చెందిన ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు సి ఆర్ ఎం టి లకు పలమనేరు మండల విద్యాశాఖ అధికారులు ఆధ్వర్యంలో టీచ్ టూల్ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం (5-7 -2024) వ తేదీన జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజులు పలమనేరులో జరుగుతున్న టీచ్ టూల్ శిక్షణ శిబిరాన్ని సందర్శించడం జరిగింది. ఈ శిబిరంలో శిక్షణ తీసుకొంటున్న ఉపాధ్యాయుల గురించి చెబుతూ ఉపాధ్యాయుడు తరగతి గదిలోకి వచ్చిన తరువాత ఆ తరగతి గదిలో పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయి. విద్యార్థులు ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నారు. అని తెలుసుకొని తనకు అనుకూలంగా మార్చుకోవాలి. అప్పుడే ఉపాధ్యాయుడు చెప్పే అంశాలు విద్యార్థులు నేర్చుకోవడానికి ఉపయోగపడుతుంది. ఒక ఉపాధ్యాయుడు తన తరగతి గదిని ఉన్నతంగా మార్చుకోవాలంటే టీచ్ టూల్ శిక్షణ బాగా ఉపయోగపడుతుంది. దీనితోపాటు ఉపాధ్యాయుల డ్రెస్ కోడ్ కూడా బాగా ఉండాలని చెప్పడం జరిగింది. ఉపాధ్యాయుడు చెప్పినది విద్యార్థులు వినాలంటే మొదటిగా ఉపాధ్యాయునికి బాగా సబ్జెక్ట్ పై పట్టు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిణి పి లీలారాణి, ఏ. ఎల్.ఎస్ కోఆర్డినేటర్ అజయ్ కుమార్ రెడ్డి,మాస్టర్ ట్రైనర్స్, సి. ఆర్.ఎం.టి లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు అన్యాయం చేస్తే ఊరుకోం

**పలమనేరు మేజర్‌న్యూస్ :** ఉపాధి కూలీలకు అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని బహుజన రైతు ఉపాధి కూలీల మహాసభ బృందం ఉద్ఘటించారు. అందులో భాగంగా శుక్రవారం పలమనేరు పట్టణంలో గల జాతీయ మానవ హక్కుల కార్యాలయం నందు శివాడి గోవిందు అధ్యక్షతన నియోజకవర్గ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ మానవ హక్కుల జిల్లా అధ్యక్షులు డి.వి మునిరత్నం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శివాడి గోవిందు మాట్లాడుతూ.... గత ఐదు సంవత్సరాలు నుండి గ్రామీణ ప్రాంతాల్లో



కూలీలకు ఉపాధి పనులు లేక చాలా ఇబ్బందులు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా కూలీలకు పని లేక వలసలు నివారణ కోసం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొస్తే ప్రారంభంలో మాత్రం పాలకులు అధికారులు ఆగమేగాలతో కూలీలకు పని కల్పించినా కాలక్రమేన ఆ పథకం ఉన్నత వర్గాల చేతిలోకి వెళ్లి కూలీలకు మోసం చేశారని దుయ్యబట్టారు. భవిష్యత్తులో బహుజన రైతు ఉపాధి కూలీల మహాసభ ద్వారా అధికారులపై ఒత్తిడి తెచ్చి నిజమైన కూలీలకు న్యాయం జరిగే విధంగా పోరాడుతామని దళారీ వ్యవస్థను రూపుమాపడానికి ఐక్య ఉద్యమం చేపడతామన్నారు. బినామీ పేర్లతో దళారులు కూలీలకు చెందాల్సిన కోట్లాది రూపాయలను సొమ్ము చేసుకుని దాచుకోవడానికి ఉపాధి అధికారులే కారణమని మండిపడ్డారు. అనంతరం తాత్కాలిక కమిటీనిఎన్నిక చేశారు.

కన్వీనర్ శివాడీ గోవిందు,కో కన్వీనర్లుగా ఆదిశేఖర్,బాలయ్య, ఆర్గనైజర్లుగా కోటేశ్వర్, మురళి, రమేష్, ప్రకాష్, గంగాధర్ లని ఎన్నుకోవడం జరిగింది.

# రెస్కో ఉద్యోగులకు సామర్థ్య పరీక్ష నిర్వహణ



**శాంతిపురం మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఉమ్మడి కూటమి నేతృత్వంలోతెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. దీంతో ఆ పార్టీ శ్రేణులు కుప్పం నియోజకవర్గ విద్యుత్ సంస్థ రెస్కోలో అక్రమ నియామకాల ద్వారా జరిగిన అవినీతిపై ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ద్వారా రెస్కోలో జరిగిన అవినీతిని వెలికి తీస్తామని బహిరంగ ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడంతో రెస్కో పాలకవర్గం రాజీనామా చేసింది. ఈ పరిణామాల మధ్య గతవారం రెస్కో అధ్యక్షులుగా జాయింట్ కలెక్టర్ బి శ్రీనివాసులు బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఫిర్యాదుతో రెస్కోలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టారు. గతంలో రెస్కోలో 121 మంది ఉద్యోగులు పనిచేశారు వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఆ పార్టీ నేతలు వారి బంధువులు మరియు వారి అనుయాయులకు రెస్కోలో ఉద్యోగాలు కల్పించారని విమర్శలు వచ్చాయి. క్షేత్రస్థాయిలో పనిచేసే హెల్పర్లు లైన్మెన్లు అసిస్టెంట్ హెల్పర్ల నుంచి భారీ ఎత్తున ముడుపులు స్వీకరించి ఉద్యోగాలను కట్టబెట్టినట్లు తెలిసింది. ఈ అవినీతి పై అక్రమ నియామకాలపై వేగవంతంగా విచారణ చేపట్టిన జెసి పి శ్రీనివాసులు గురువారం శాంతిపురం మండలంలోని రెస్కో కార్యాలయంలో గత ఐదేళ్లలో రెస్కోలో ఉద్యోగం పొందిన వారికి సామర్థ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. గత ప్రభుత్వంలో రెస్కోలో 121 మంది అక్రమ పద్ధతిలో ఉద్యోగాలు పొందగా వారందరికీ ఈ సామర్థ్య పరీక్షలు నిర్వహించడం గమనార్హం. ఈ క్రమంలో ఎంతమంది అర్హత సాధించారు ఎంతమంది ఉద్యోగాలు కోల్పోతారన్న నివేదికను జెసికి సమర్పిస్తామని సదరు సంస్థ ఉద్యోగులు మీడియాకు తెలిపారు.

# శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో అమరావతి రైతులు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి అమరావతి రాజధాని రైతులు సుమారు 200 మంది విచ్చేశారు. వారికి శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. అనంతరం శ్రీ మేధా గురుదక్షిణామూర్తి సన్నిధానం వద్ద దేవస్థానం వేద పండితులతో అమరావతి రాజధాని రైతులను ప్రత్యేకంగా ఆశీర్వదించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తి స్వామి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓ సతీష్ మల్లి దేవస్థానం సూపరిడెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్, ఈవో సిసి ప్రదీప్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ దేవస్థానం పిఆర్ఓ నాగభూషణం నాయక్ రవి గోపాల్ వీరమణి పార్థసారథి. ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. లిబొజ్జల కుటుంబం అమరావతి రైతులకు పసుపు కుంకుమ పంపిణిలి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతిని రాజధాని చేయడంపై ఓ ప్రకటన విడుదల చేయడంతో అమరావతి రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ రాజధాని అమరావతి నుంచి కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనానికి తిరుమలకి బయలుదేరారు. మార్గం మధ్యలో శ్రీకాళహస్తి ఈశ్వరుని దర్శించుకుని, అనంతరం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి స్వగృహానికి విచ్చేశారు. అమరావతి రైతులను బొజ్జల సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ. సతీమణి బోజ్జల రిషిత రెడ్డి సాదర స్వాగతం పలికి వారికి రాత్రి బస వారికి కావలసిన భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.



# నాటకాలు వద్దు జగన్ - డా.ఎం.ఉమేష్ రావు, నెమళ్ళూరు బుజ్జి.



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** గడచిన ఐదు సంవత్సరాల కాలంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన చట్టాన్ని అనుసరిస్తూ ఆటవిక సూత్రాల ఆధారంగా రాక్షస పాలన సాగించి, అధికారం కోల్పోగానే ధర్మ పాలకుడిగా జగన్ నంగనాచి నాటకాలు వేస్తున్నాడని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు మరియు సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధ్వంస కారులు చేసే దాడులు, దౌర్జన్యాలను చూసి పైశాచిక ఆనందాన్ని పొందిన జగన్మోహన్ రెడ్డి, బాబాయ్ హత్య కేసును పట్టించుకోడు కానీ,తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్న కరడుకట్టిన విధ్వంసకారుడు పిన్నెల్లి రామకృష్ణా రెడ్డిని నిన్నటి రోజు జగన్ జైలుకెళ్ళి కలవడం సిగ్గుచేటని ఉమేష్ ఆరోపించారు.

నయానో, భయానో వ్యవస్థలను తన గుప్పిట్లో ఉంచుకొని గడచిన ఐదు సంవత్సరాల కాలంలో జరిగిన అన్ని రకాల ఎన్నికలలో దేశ చరిత్రలోనే ఎవ్వరూ ఊహించని రీతిలో అక్రమాలకు పాల్పడిన జగన్మోహన్ రెడ్డి పాపం పండి, మొన్నటి శాసనసభ ఎన్నికలలో తన ఆటలు సాగనీయకుండా భారత ఎన్నికల కమిషన్ పకడ్బందీగా చర్యలు తీసుకోవడంతో జగన్ పప్పులు ఉడకలేదని ఉమేష్ తెలిపారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఈరోజు వైసిపి నాయకులు దాడులు, దౌర్జన్యాలు,హింస అనే మాటలు మాట్లాడటం విడ్డూరంగా ఉందని, గడచిన ఐదు సంవత్సరాలు ప్రతీ రోజూ రాష్ట్రంలో ఏదో ఒక మూల ప్రతిపక్షాలకు నాయకులపై దౌర్జన్యాలకు దిగడం, ప్రజాస్వామ్య వాదులను నిందించడమే దినచర్యగా పెట్టుకున్న జగన్ మరియు వారి బృందం ఇప్పుడు మొసలి కన్నీరు కార్చడాన్ని ప్రజలు విశ్వసించరని బుజ్జి హెచ్చరించారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని జగన్ చేసినంత వినాశనం ప్రపంచంలో ఏ పాలకుడు ఇంతవరకు చేయలేదని నెమళ్ళూరు బుజ్జి విమర్శించారు. అసైన్డ్ భూములను కబ్జా చేసి, ప్రజా సంపదను అప్పనంగా దోచుకున్న జగన్మోహన్ రెడ్డి తన అహంకార ధోరణిని ప్రదర్శిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ఏకవచనంతో సంబోధించడాన్ని నెమళ్ళూరు బుజ్జి తీవ్రంగా ఖండిస్తూ,తీరు మార్చుకోకపోతే 2029 లో కూడా జగన్మోహన్ రెడ్డికి 2024 లో దక్కిన దాని కన్నా ఘోరంగా వస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్,తిరుపతి పార్లమెంటు నాయకులు భాస్కర్ ముదిరాజ్, మణి ముదిరాజ్, శివ, గణేష్, మైనారిటీ విభాగం నాయకులు షేక్ జిలానీ, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి సేవలో పలువురు ప్రముఖులు



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు ఢిల్లీ రాష్ట్రపతి భవన్ జాయింట్ సెక్రెటరీ మన్మేతి నంద ఐ.ఏ.ఎస్ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేశారు. వారిని ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు తెలుగు చలనచిత్ర దర్శకుడు అనిల్ రావిపూడి విచ్చేసి తను త్వరలో తీయబోతున్న సంక్రాంతికి వస్తున్నారు చిత్రానికి సంబంధించిన స్క్రిప్టు శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి సన్నిధానం వద్ద ఉంచి విశేష పూజలు నిర్వహించారు.